# నామ్కేవాస్ కార్పొరేషన్!

## కానరాని అధికారులు!




మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించి సంవత్సరం కాలం పూర్తియినా,ప్రజలకు అందాల్సిన ప్రాథమిక పారిశుద్ధ్య సేవలు మాత్రం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలిపోయాయని స్థానికులు మండిపడు తున్నారు. "కార్పొరేషన్"అనే పేరు మాత్రమే మారిందిగానీ,ప్రజల సమస్యలు మాత్రం యథాతథంగానే కొనసాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా నస్పూర్ ప్రాంతంలోని పలు డివిజన్లలో శానిటేషన్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ప్రజల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
పేజీలు : 8




దేశం లోని  బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల వేతనాలు, భత్యాలు, ఇతర సేవా ప్రయోజనాలను నిర్ణయించే నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (ఎన్‌సీడబ్ల్యూఏ) పై మరోసారి చర్చ ప్రారంభమైంది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఈ వేతన ఒప్పందం ప్రకారం ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్‌సీడబ్ల్యూఏ-11 ఈ ఏడాది 30, జూన్ ,2026 తో ముగియనుండగా, 1, జూలై, 2026 నుంచి ఎన్‌సీడబ్ల్యూఏ-12 అమల్లోకి రావాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కోల్ ఇండియా యాజమాన్యం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ కొత్త వేతన ఒప్పందం పై కమిటీని వేయలేదు ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోవ డంతో బొగ్గు గని కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది. దేశ ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థ అయిన కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను సవరించేందుకు 1974లో మొదటి ఎన్‌సీడబ్ల్యూఏ ఒప్పందం కుదిరింది. అప్పటి నుంచి ప్రతి ఐదేళ్లకు ఒకసారి కొత్త వేతన ఒప్పందం అమలవుతూ వస్తోంది. 1974లో కనీస వేతనం కేవలం రూ.39 మాత్రమే ఉండగా, ప్రస్తుతం ఎన్‌సీడబ్ల్యూఏ-11 ప్రకారం కనీస వేతనం రూ.6973.7 0కు చేరింది. దీంతో గత ఐదు దశాబ్దాల్లో బొగ్గు కార్మికుల వేత నాల్లో గణనీయమైన పెరుగుదల చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

# సింగరేణి సంస్థ పర్యటనలో సింగరేణి సీఎండీ కీలక కార్యక్రమాలు



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్ శుక్రవారం రామగుండం ప్రాంతంలో తన రెండవ రోజు అధికారిక పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో



# నామ్కేవాస్ కార్పొరేషన్!కానరాని అధికారులు!




**మంచిర్యాలరూరల్ మే29(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌గా అవతరించి సంవత్సరం కాలం పూర్తియినా,ప్రజలకు అందాల్సిన ప్రాథమిక పారిశుద్ధ్య సేవలు మాత్రం ఇంకా అందని ద్రాక్షగానే మిగిలిపోయాయని స్థానికులు మండిపడుతున్నారు. "కార్పొరేషన్"అనే పేరు మాత్రమే మారిందిగానీ,ప్రజల సమస్యలు మాత్రం యథాతథంగానే కొనసాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా నస్పూర్ ప్రాంతంలోని పలు డివిజన్లలో శానిటేషన్ పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ప్రజల నుండి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అక్కడ విధులు నిర్వర్తించిన సానిటరీ ఇన్‌స్పెక్టర్ కొంతకాలం ముందు రామగుండం కార్పొరేషన్ ప్రమోషన్ పై బదిలీ అయ్యారు,ఇప్పటివరకు మరో అధికారిని నియమించకపోవడం మున్సిపల్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెత్త పేరుకుపోవడం,కాలువలు శుభ్రం కాకపోవడం, దోమల సమస్య పెరగడం వంటి ఇబ్బందులు తీవ్రరూపం దాల్చుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇక శానిటేషన్ బాధ్యతలను సానిటరీ అధికారికి కాకుండా ఎన్విరాల్మెంట్ ఇంజనీర్‌కు అప్పగించడం మరింత వివాదాస్పదంగా మారింది. శానిటేషన్ పై అవగాహనా లోపం,పర్యవేక్షణ నైపుణ్యం కలిగిన అధికారులను నియమించకుండా ఇతర విభాగాల అధికారులతో బాధ్యతలు నిర్వహించడం వల్ల క్షేత్రస్థాయిలో పనితీరు పూర్తిగా దెబ్బతింటోందని విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతో నస్పూర్ పరిధిలోని అనేక డివిజన్లలో పారిశుద్ధ్యం పూర్తిగా గాడి తప్పిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఏర్పడిన పాలకవర్గానికి దాదాపు నాలుగు నెలలు పూర్తవుతున్నప్పటికీ,ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా గాలిలో కలిసిపోతుండగా,కార్పొరేషన్ పరిపాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.ముఖ్యంగా మంచిర్యాలలో భారీగా పెరుగుతున్న హోటళ్లు, రెస్టారెంట్లు,షాపింగ్ మాల్స్,వాణిజ్య సముదాయాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయని ఆరోపణలు ఉన్నాయి.ఫుడ్ లైసెన్సులు,ట్రేడ్ లైసెన్సులు జారీ చేసే సమయంలో మున్సిపల్ కార్పొరేషన్ భారీగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ,వాటి వద్ద శానిటేషన్ ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న విషయంపై అధికారులు సరైన పర్యవేక్షణ చేయడం లేదని స్థానికులు అంటున్నారు. చాలా హోటళ్ల వెనుక చెత్త కుప్పలు,డ్రైనేజీ సమస్యలు, దుర్వాసన వంటి ఇబ్బందులు ప్రజలను వేధిస్తున్నాయని తెలుపుతున్నారు. శానిటేషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్న అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయకుండా కార్యాలయాలకే పరిమితమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.లక్షకు పైగా జనాభా కలిగిన మంచిర్యాల వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంగా ఎదుగుతున్నప్పటికీ, ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రధాన రహదారుల వెంట చెత్త పేరుకుపోవడం, కాలువలు మూసుకుపోవడం, దోమల సమస్య పెరగడం వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యానికే ముప్పుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడంలో చురుకుదనం చూపుతున్న మున్సిపల్ కార్పొరేషన్, సేవలు అందించడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు.అభివృద్ధి పేరుతో భారీ ప్రకటనలు చేస్తున్న అధికారులు,నేలమట్టంలోని సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.ఈ పరిస్థితులపై వెంటనే స్పందించి శానిటేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని,ఖాళీగా ఉన్న సానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని,హోటళ్లతో పాటుగా వాణిజ్య సముదాయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ పాలకవర్గంతో పాటు స్థానిక ఎమ్మెల్యే సైతం జోక్యం చేసుకుని ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాములకు ఉచితంగా కళ్లజోడులు అందించాలి

**మంచిర్యాల, 29, మే (పత్రిక న్యూస్):** కోల్ ఇండియా లిమిటెడ్ ఉద్యోగులు మరియు వారి ఆధారిత కుటుంబ సభ్యులకు కళ్లజోడు ఖర్చుల రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని సింగరేణి విశ్రాంత ఉద్యోగులు తెలిపారు .అయితే సింగరేణి కాలరీస్ సంస్థల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి జీవిత భాగస్వాముల విషయంలో రీయింబర్స్‌మెంట్ విధానం కంటే నేరుగా ఉచితంగా కళ్లజోడులు అందించే పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గనుల్లో దశాబ్దాల పాటు కఠిన పరిస్థితుల్లో పనిచేసిన కార్మికులు వృద్ధాప్యంలో కంటి సమస్యలు, చూపు మందగించడం వంటి అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. తరచూ కళ్లజోడులు మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుండగా, పెన్షనర్లకు ఇది అదనపు ఆర్థిక భారం అవుతోంది. ప్రస్తుతం వయోభారం, మధుమేహం, రక్తపోటు వంటి ఆరోగ్య సమస్యల కారణంగా కంటి సంరక్షణ అత్యంత


8:27 Fri, May 29

CIL-OM-Spectacles-reimbursement.pdf

industrialpunch.com

COAL INDIA LIMITED

A Maharatna Company

PERSONNEL DIVISION POLICY CELL

(An ISO 9001:2015, ISO 14001:2015 & ISO 50001:2011 Certified Company)

CIL/C5A (PC)/Spectacles reimbursement/1165-A 06.03.2024

Spectacles Reimbursement under Medical Attendance Rules.

The Competent Authority of CIL in its 461st CIL Board Meeting held on 31.01.2024 under Item No. 461.4 (C) has approved amendment in clause 3.3 (a) of chapter –III i.e treatment of MAR to include reimbursement of Spectacles under Medical Attendance Rules.

Details of the amendment are given below:

a) Amendment in Clause 3.3(a) of Chapter-III of MAR:-

| Chapter and Clause of HR Manual | Existing Provision | Amendment |
|---|---|---|
| 3.3 (a) of chapter –III i.e treatment of MAR | Eye treatment: Treatment of all types of eye diseases, testing of eyes for correction of errors of refraction once in three years for entitled employees and their eligible family members and provision of eye prosthesis will be allowed, but cost of spectacles is inadmissible | Eye treatment: Treatment of all types of eye diseases, testing of eyes for correction of errors of refraction for entitled employees and their eligible family members and provision of eye prosthesis will be allowed. Cost of spectacles based on modalities issued mentioned in notes below in a block of two years. |

b) Grade-wise Ceiling for reimbursement

| GRADE | Ceiling (in Rs.) |
|---|---|
| Board level | 50,000 |
| E8 & E9 | 45,000 |
| E6-E7 | 35,000 |
| E4-E5 | 30,000 |
| E1-E3 | 20,000 |
| NON-EXE | 10,000 |

అవసరమైంది. చాలామంది పెన్షనర్లు పరిమిత ఆదాయంతో జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ముందుగా డబ్బులు ఖర్చు చేసి తర్వాత రీయింబర్స్‌మెంట్ పొందడం కష్టసాధ్యమవుతోంది. అందువల్ల సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఆసుపత్రులు లేదా ఆప్టికల్ కేంద్రాల ద్వారా నేరుగా ఉచిత కళ్లజోడులు అందించే విధానాన్ని అమలు చేయాలని కోరుతున్నారు. ప్రత్యేకించి వృద్ధాప్యంలో ఉన్న విశ్రాంత ఉద్యోగులు మరియు వారి జీవిత భాగస్వాముల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఉచిత కళ్ల పరీక్షలు నిర్వహించి, అవసరమైన కళ్లజోడులను పూర్తిగా ఉచితంగా అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సింగరేణి యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించి వేలాది మంది విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఉపశమనం కలిగించే ఈ సంక్షేమ నిర్ణయాన్ని త్వరితగతిన అమలు చేయాలని కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా రెఫ్రి బోర్డు ఎగ్జామ్



**మంచిర్యాల, మే 29 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న కబడ్డీ రిఫరీ బోర్డు పరీక్షలు వచ్చే నెల రెండో వారంలో నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కె. కార్తీక్ తెలిపారు. కబడ్డీ క్రీడపై ఆసక్తి ఉన్న యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. పరీక్షకు హాజరుకావాలనుకునే అభ్యర్థులు తమ పేర్లను ట్రినిటీ హై స్కూల్ పీఈటీ రవీంద్ర వద్ద నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఈ. రామచందర్‌తో పాటు మంచిర్యాల జిల్లా పరిధిలోని అన్ని మండలాల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు: 9704646797ను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

## జీఎం ఎం. విజయభాస్కర రెడ్డికి విశ్రాంత కార్మికుల ఘన సన్మానం






**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయభాస్కర రెడ్డి ఈ నెల పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా శుక్రవారం గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయంలో సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు కార్యక్రమను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత కార్మికులు జీఎంకు శాలువాతో సన్మానం చేసి పూల బొకే అందజేసి సేవలను కొనియాడారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని పలువురు కొనియాడారు .ఈ కార్యక్రమంలో కొమురం భీం జిల్లా సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ నెం. 4148/1997) అధ్యక్షులు బూడిది గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు గుర్రపు గంగయ్య, ప్రధాన కార్యదర్శి బాసబోయిన రవీందర్, కోశాధికారి కె. యాదగిరి, కార్యవర్గ సభ్యులు పోటు బాబు, ముద్దం సత్తయ్య, గంగిశెట్టి శ్రీనివాస్, ఎం. లక్ష్మీనారాయణ, పత్తెం రంగయ్య, కంబాల విజయ్, దుర్గం శంకర్, మీనా వేణి ఓదెలు, చిలుకూరి బానయ్య, కామాద్రి మల్లేష్, సి హెచ్ మోహన్ గౌడ్, రామిల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశము లోని బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల వేతనాలు, భత్యాలు నిర్ణయించే ఎన్‌సీడబ్ల్యూఏ ఒప్పందం

**-1 నుంచి 11 వరకు గల చరిత్ర పై "ప్రజజ్యోతి" లో ప్రత్యేక కథనం ............**

**ఎన్‌సీడబ్ల్యూఏ-12 పై బొగ్గు కార్మికుల్లో ఉత్కంఠ.. !!!జూలై 1 నుంచి కొత్త వేతన ఒప్పందం అమలవుతుందా..?**

**రూ.39 నుంచి రూ.6973 వరకు పెరిగిన కనీస వేతనం.. 12వ వేతన ఒప్పందంపై జాతెయ కార్మిక సంఘాల దృష్టి**





**మంచిర్యాల, మే 29 (ప్రజా జ్యోతి):** దేశం లోని బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికుల వేతనాలు, భత్యాలు, ఇతర సేవా ప్రయోజనాలను నిర్ణయించే నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (ఎన్‌సీడబ్ల్యూఏ) పై మరోసారి చర్చ ప్రారంభమైంది. ప్రతి ఐదేళ్లకు ఒకసారి జరిగే ఈ వేతన ఒప్పందం ప్రకారం ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్‌సీడబ్ల్యూఏ-11 ఈ ఏడాది 30, జూన్ ,2026 తో ముగియనుండగా, 1, జూలై, 2026 నుంచి ఎన్‌సీడబ్ల్యూఏ-12 అమల్లోకి రావాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కోల్ ఇండియా యాజమాన్యం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ కొత్త వేతన ఒప్పందం పై కమిటీని వేయలేదు ఎలాంటి అధికారిక ప్రకటన చేయకపోవడంతో బొగ్గు గని కార్మికుల్లో ఉత్కంఠ నెలకొంది. దేశ ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థ అయిన కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను సవరించేందుకు 1974లో మొదటి ఎన్‌సీడబ్ల్యూఏ ఒప్పందం కుదిరింది. అప్పటి నుంచి ప్రతి ఐదేళ్లకు ఒకసారి కొత్త వేతన ఒప్పందం అమలవుతూ వస్తోంది. 1974లో కనీస వేతనం కేవలం రూ.39 మాత్రమే ఉండగా, ప్రస్తుతం ఎన్‌సీడబ్ల్యూఏ-11 ప్రకారం కనీస వేతనం రూ.6973.70కు చేరింది. దీంతో గత ఐదు దశాబ్దాల్లో బొగ్గు కార్మికుల వేతనాల్లో గణనీయమైన పెరుగుదల చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.

**ఎన్‌సీడబ్ల్యూఏ ఒప్పందం -1 నుంచి 11 వరకు గల చరిత్ర .......**

ఎన్‌సీడబ్ల్యూఏ-1 ఒప్పందం 1974 డిసెంబర్ 11న కుదిరి 1975 నుంచి అమల్లోకి వచ్చింది. దేశంలోని బొగ్గు గనుల కార్మికుల వేతనాలను నిర్ణయించే నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (ఎన్‌సీడబ్ల్యూఏ) ద్వారా 1974 నుంచి 2023 వరకు మొత్తం 11 సార్లు వేతన ఒప్పందాలు అమలయ్యాయి. ప్రతి ఒప్పందంతో కార్మికుల కనీస వేతనాలు గణనీయంగా పెరుగుతూ వచ్చాయి. 1975-1978 కాలానికి అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-1లో కనీస వేతనం రూ.39గా ఉండగా, 1979-1983లో అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-2లో అది రూ.73.90కి పెరిగింది. 1983-1987లో ఎన్‌సీడబ్ల్యూఏ-3 ప్రకారం రూ.81, 1989-1991లో ఎన్‌సీడబ్ల్యూఏ-4లో రూ.86గా నిర్ణయించారు. అనంతరం 1996-2001 కాలానికి అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-5లో కనీస వేతనం రూ.235కు చేరింది. 2000-2006 కాలానికి అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-6లో రూ.424.53గా నిర్ణయించగా, 2005-2006లో అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-7లో అది రూ.1185.39కు పెరిగింది. 2009-2011 కాలానికి అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-8లో రూ.1808, 2012-2016లో ఎన్‌సీడబ్ల్యూఏ-9 ప్రకారం రూ.3515.39గా నిర్ణయించారు. 2017-2021 కాలానికి అమలైన ఎన్‌సీడబ్ల్యూఏ-10లో కనీస వేతనం రూ.4899గా ఉండగా, 2023-2026 కాలానికి అమలులో ఉన్న ఎన్‌సీడబ్ల్యూఏ -11లో అది రూ.6973.70కు పెరిగింది. దాదాపు ఐదు దశాబ్దాల్లో బొగ్గు కార్మికుల కనీస వేతనం రూ.39 నుంచి రూ.6973.70 వరకు పెరగడం గమనార్హం. గత ఎన్‌సీడబ్ల్యూఏ ఒప్పందాల సంతకాల తేదీలను పరిశీలిస్తే, ఎన్‌సీడబ్ల్యూఏ-1 ఒప్పందం 11,డిసెంబర్ ,1974న కుదిరి 1,జనవరి ,1975 నుంచి 31,డిసెంబర్ 1978 వరకు అమలైంది. ఎన్‌సీడబ్ల్యూఏ-2 ఒప్పందం 1,ఆగష్టు ,1979న కుదిరి జనవరి,1979 నుంచి 31, డిసెంబర్ 1983 వరకు అమ లులో ఉంది.




ఎన్‌సీడబ్ల్యూఏ-3 ఒప్పందం 11,నవంబర్ ,1983న కుదిరి జనవరి 1983 నుంచి 30,జూన్ ,1991 వరకు అమలైంది. ఎన్‌సీడబ్ల్యూఏ-4 ఒప్పందం 27,జూలై ,1989న కుదిరి జనవరి ,1991 నుంచి 30,జూన్, 1996 వరకు అమలులో ఉంది. ఎన్‌సీ డబ్ల్యూఏ-5 ఒప్పందం 10,సెప్టెంబర్ 1996న కుదిరి జనవి, 1997 నుంచి 30,జూన్ ,2001 వరకు అమలైంది. ఎన్‌సీడబ్ల్యూ ఏ-6 ఒప్పందం 23,డిసెంబర్, 2000న కుదిరి జనవరి, 1997 నుంచి 30,జూన్ ,2006 వరకు అమలులో ఉంది. ఎన్‌సీడబ్ల్యూఏ-7 ఒప్పందం 15,జూలై,2005న కుదిరి 3,జూలై 2001 నుంచి 30,జూన్ ,2006 వరకు అమలైంది. ఎన్‌సీడబ్ల్యూఏ-8 ఒప్పందం 24,జనవరి 2009న కుదిరి జనవరి,2006 నుంచి 30,జూన్ 2011 వరకు అమలైంది. అలాగే ఎన్‌సీడబ్ల్యూఏ-9 ఒప్పందం 31,జనవరి 2012న కుదిరి జనవరి ,2011 నుంచి 30,జూన్, 2016 వరకు అమలులో ఉంది. ఎన్‌సీడబ్ల్యూఏ-10 ఒప్పందం 10,అక్టోబర్ 2017న కుదిరి 1,జూలై 2016 నుంచి 30,జూన్, 2021 వరకు అమలైంది. ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్‌సీడబ్ల్యూ ఏ-11 ఒప్పందం 20,మే ,2023 న కుదిరి 1,జూలై 2021 నుంచి 30,జూన్ 2026 వరకు అమలులో కొనసాగుతోంది. 2023లో అమల్లోకి వచ్చిన ఎన్‌సీడబ్ల్యూఏ-11 బొగ్గు కార్మికులకు భారీ ఊరటనిచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం కనీస వేతనం రూ.43,674.45గా నిర్ణయించబడింది. ఇందులో ప్రాథమిక వేతనం, డీఏ, ఇతర భత్యాలు మరియు ప్రయోజనాలు కలిపి మొత్తం వేతన నిర్మాణం పెరిగింది. గత ఒప్పందంతో పోలిస్తే వేల రూపాయల మేర పెరుగుదల రావడంతో కోల్ ఇండియా మరియు సింగరేణి కార్మికుల్లో ఆనందం వ్యక్తమైంది. ముఖ్యంగా ద్రవ్యోల్బ ణం, జీవన వ్యయాల పెరుగుదల నేపథ్యంలో ఈ ఒప్పందం కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించిందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి.. తాజా ఎన్‌సీడబ్ల్యూఏ-11 ఒప్పందం 2023 మే 20న సంతకం చేయబడగా, ఇది 2021 జూలై 1 నుంచి 2026 జూన్ 30 వరకు అమల్లో ఉంది.

**కీలక పాత్ర లో జేబీసీసీఐ ................**

బొగ్గు కార్మికుల వేతనాల నిర్ణయంలో జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ కోల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ) కీలక పాత్ర పోషిస్తుంది. ప్రతి వేతన ఒప్పందానికి ముందు కోల్ ఇండియా యాజమాన్యం, అనుబంధ సంస్థలు, జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు కలిసి పలుమార్లు సమావేశాలు నిర్వహించి వేతన పెంపు, బేసిక్ పే, ఇంక్రిమెంట్లు, ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ), ఇతర అలవెన్సులపై చర్చలు జరుపుతారు. ఇందులో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, బీఎంఎస్, హెచ్ఎంఎస్ వంటి జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొంటారు. గతంలో వేతన ఒప్పందాల అమలులో ఆలస్యం జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. కొన్నిసార్లు వేతన సవరణల కోసం సింగరేణి సహా దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో కార్మిక సంఘాలు సమ్మెలు, ఆందోళనలు చేపట్టిన చరిత్ర ఉంది. దీంతో ఎన్‌సీడబ్ల్యూఏ-12 అమలుపై ఈసారి కూడా కార్మిక సంఘాలు ఒత్తిడి తీసుకురావచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం బొగ్గు పరిశ్రమలో పెరుగుతున్న ఉత్పత్తి లక్ష్యాలు, ద్రవ్యోల్బణం, జీవన వ్యయం, కార్మికుల సంక్షేమ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి వేతన ఒప్పందంలో గణనీయమైన పెరుగుదల ఉండాలని కార్మికులు ఆశిస్తున్నారు. మరోవైపు కోల్ ఇండియా యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వ వైఖరి ఎలా ఉండబోతుందన్నది కూడా ఆసక్తికరంగా మారింది. జూలై 1,2026 సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఎన్‌సీడబ్ల్యూఏ-12పై చర్చలు ఎప్పుడు ప్రారంభమవుతాయి..? కొత్త వేతన ఒప్పందం సమయానికి అమల్లోకి వస్తుందా..? అనే ప్రశ్నలు ప్రస్తుతం బొగ్గు కార్మిక వర్గాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

# సింగరేణి సంస్థ పర్యటనలో సింగరేణి సీఎండీ కీలక కార్యక్రమాలు

**రామగుండము లో మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ప్రారంభం ఉద్యోగులతో ముఖాముఖి క్రీడా సౌకర్యాల పరిశీలన**





**మంచిర్యాల, 29, మే (పత్రిక న్యూస్):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్ శుక్రవారం రామగుండం ప్రాంతంలో తన రెండవ రోజు అధికారిక పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీడీకే-11 ఇన్‌క్లైన్ గనిలో మ్యాన్ రైడింగ్ సిస్టమ్‌ను ప్రారంభించడంతో పాటు, ఉద్యోగులు, అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. అనంతరం రామగుండం ఏరియాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని సందర్శించి ఉద్యోగుల కోసం కల్పిస్తున్న క్రీడా, వినోద సౌకర్యాలను పరిశీలించారు. జీడీకే-11 ఇన్‌క్లైన్ గనిలో ఏర్పాటు చేసిన మ్యాన్ రైడింగ్ సిస్టమ్‌ను ప్రారంభించిన సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, భూగర్భ గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సౌకర్యం, భద్రత, సంక్షేమానికి సింగరేణి యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉద్యోగులను గని ఉపరితలం నుంచి భూగర్భంలోని పని ప్రదేశాలకు సురక్షితంగా, వేగంగా, సౌకర్యవంతంగా తరలించేందుకు ఈ మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా కార్మికులపై పడే శారీరక శ్రమ గణనీయంగా తగ్గడంతో పాటు, పని ప్రదేశాలకు చేరుకునే సమయం కూడా ఆదా అవుతుందని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, గని భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా సింగరేణి సంస్థ అన్ని భూగర్భ గనుల్లో దశలవారీగా మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను ప్రవేశపెడుతోందని వెల్లడించారు. అనంతరం జీడీకే-11 ఇన్‌క్లైన్ గనిలో ఉద్యోగులు, అధికారులతో సీఎండీ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రస్తుత పరిస్థితులు, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత పెంపుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యోగులతో స్వేచ్ఛగా, నిర్మాణాత్మకంగా అభిప్రాయాలు పంచుకున్నారు. ఉద్యోగుల సూచనలు, అభిప్రాయాలను తెలుసుకుంటూ సంస్థ పురోగతికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో నెలకొన్న జట్టుగా పనిచేసే సంస్కృతి, పారదర్శకత, సమిష్టి అభివృద్ధి లక్ష్యాన్ని ఈ సమావేశం ప్రతిబింబించిందన్నారు. అదే సందర్భంగా గనిలో ఏర్పాటు చేసిన నూతన మ్యాన్ రైడింగ్ సిస్టమ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులను సీఎండీ ప్రత్యేకంగా సన్మానించారు. వారి అంకితభావం, సేవలను అభినందిస్తూ సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్మిక సంఘాల నాయకులు, డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇదే పర్యటనలో భాగంగా రామగుండం ఏరియాలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియాన్ని డైరెక్టర్లతో కలిసి సందర్శించిన సీఎండీ, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్న క్రీడలు, ఆటలు, వినోద సౌకర్యాలను పరిశీలించారు. ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణలో క్రీడల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, సింగరేణి అన్ని ఏరియాల్లో ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలని సూచించారు. ఉద్యోగులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ఇటువంటి క్రీడా వసతులు ఎంతో దోహదపడతాయని సీఎండీ అభిప్రాయపడ్డారు.

## తాండూరు మండలంలో మంజూరు అయిన జూనియర్ కళాశాల తరగతులు వెంటనే ప్రారంభించాలి...

**దీ-వా-ం నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా**




**తాండూరు మే 29 ప్రజాజ్యోతి** బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలానికి మంజూరు అయిన జూనియర్ కళాశాలను వెంటనే ప్రారంభించాలి అని డిమాండ్ చేస్తూ తాండూరు మండలంలోని జాతీయ రహదారిపై జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ అధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో జూనియర్ కళాశాలలు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు గత సంవత్సరం హంగు ఆర్భాటాలతో తాండూరు మండలానికి జూనియర్ కలశాల మంజూరు చేసిన కూడా నేటి వరకు తరగతులు ప్రారంభం చేయలేదు అని కేవలం పేపర్లకు పరిమితం అయిన కూడా ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక మీూా గడ్డం వినోద్ నిర్లక్ష్యంతో తరగతులు ఇంకా ప్రారంభం కాలేదు అని పక్షాన తెలియజేస్తున్నాము తాండూరు మండలంలోని పదవ తరగతి చదనుకొనే విద్యార్థులు సుమారుగా 200 నుండి 300 మంది విద్యార్థులు ఇంటర్ విద్య అందక నష్టపోతున్నారు అని అన్నారు. ఇప్పటికి అయిన స్థానిక గడ్డం వినోద్ విద్యార్థుల మీద దృష్టి పెట్టి జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభం అయ్యేలా చొరవ తీసుకోవాలి అని తరపున తెలియజేస్తున్నాము.లేని పక్షంలో అధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూర్య(చింటూ), బెల్లంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి బుద్ధర్తి సుమంత్, రాకేష్,రిజవాన్, వెంకటేష్,చోదన్, సారయ్య, ప్రశాంత్, సాయి,అక్రమ్, జుబైర్, సొహెల్, జాడి పోశం, ముబీన్, రమేష్,హర్ష వర్ధన్, సాయి ప్రసాద్,గంధం క్రిష్ణ, కుమార్, ఫెరోజ్

## ఎండలోనూ వీఓఏల 'పోరు'బాట

**నెలకు రూ.20 వేల వేతనం చెల్లించాలి**

**దండేపల్లిలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె**



**దండేపల్లి, మే 29 (ప్రజాజ్యోతి):**తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి కూడా కొనసాగింది. 'తెలంగాణ రాష్ట్ర ఐకేపీ, సెర్ప్ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ' పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఆందోళనలో భాగంగా మండల కేంద్రంలో దీక్షా శిబిరం ఏర్పాటు చేశారు. భానుడి భగభగలను సైతం లెక్కచేయకుండా శిబిరంలో కూర్చున్న వీఓఏలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐకేపీ వీఓఏల యూనియన్ మండల అధ్యక్షుడు బద్రి సత్తన్న మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పెరిగిన ధరల దృష్ట్యా ప్రస్తుత వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నంబర్ 59ను సవరించి వీఓఏలకు నెలకు రూ.20 వేల కనీస వేతనం చెల్లించాలని, తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వీఓఏలకు రూ.10 లక్షల ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి. అర్హత కలిగిన వారికి సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని వేతనాలను నేరుగా వీఓఏల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రమీల, కోశాధికారి శ్రీమతి, ఉపాధ్యక్షులు ముత్యం శ్రీనివాస్, సలహాదారులు అనంతలక్ష్మీ, మహేష్, భూలక్ష్మీ, నీరజ, సుజాత, విజయ, రవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల గని విస్తరణకు అటవీ శాఖ పరిశీలన





**రామకృష్ణాపూర్, మే 29(ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ ఉపరితల గని విస్తరణకు సంబంధించి సేకరించాల్సిన అటవీ భూమికి బదులుగా పరిహార అటవీ పెంపకం చేపట్టేందుకు ప్రతిపాదించిన భూమిని డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఐఎఫ్ఎస్,సింగరేణి అధికారులు పరిశీలించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని సింగపూర్ గ్రామంలో సింగరేణి సేకరించిన భూమిలో భౌగోళిక పరిస్థితులు, మట్టిగుణాలు, నీటి లభ్యత తదితర అంశాలను అధికారులు సమీక్షించారు. ప్రభుత్వ నిబంధ నలు, పర్యావరణ మార్గదర్శకాలు పాటిస్తూ తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణతో పాటు పలువురు సింగరేణి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతు డిస్కమ్ పేరుతో రైతులపై ప్రభుత్వం కుట్ర చేస్తోంది

**"రైతు డిస్కమ్‌తో వ్యవసాయానికి ఎండ్రిన్ పోసినట్టే"**

**ఈఆర్‌సీ పబ్లిక్ హియరింగ్‌లో టీఆర్‌ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత**

**మంచిర్యాల , మే 29 (ప్రజా జ్యోతి):**"రైతు డిస్కమ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రైతులపై కుట్ర చేస్తోందని , ఈ ప్రతిపాదన అమలైతే తెలంగాణ వ్యవసాయానికి ఎండ్రిన్ పోసినట్టే అవుతుందని, 1999 నాటి కాల్పుల ఘటనలాంటి పరిస్థితులను ప్రభుత్వం కొనితెచ్చు కోవద్దు" అని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో హెచ్చరించారు. రైతు కమిషన్ ఏర్పాటుకు సంబంధించి శుక్రవారం తెలంగాణ ఈఆర్‌సీ నిర్వహించిన పబ్లిక్ హియరింగ్‌కు హాజరైన ఆమె, రైతు డిస్కమ్ ప్రతిపాదనపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్ణయించే అత్యంత కీలకమైన అంశమిదని, కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని ఈఆర్‌సీని కోరారు. తెలంగాణలో రైతులు కష్టపడి 29 లక్షల బోర్లు వేసుకున్నారని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో విద్యుత్ రంగంలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడం వల్ల వ్యవసాయం పుంజుకుందని కవిత అన్నారు. గతంలో 20 లక్షల టన్నుల ధాన్యం పండించిన తెలంగాణ రైతాంగం ఇప్పుడు కోటి 40 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేస్తోందన్నారు. కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రాజెక్టుల నుంచి పూర్తిస్థాయిలో నీళ్లు రాకపోయినా, బోర్ల ద్వారానే రైతులు సాగు కొనసాగించగలిగారని, అయితే రైతు డిస్కమ్ పేరుతో 29 లక్షల బోర్ల మోటార్ల భవిష్యత్‌ను ప్రభుత్వం దోలాయమానంలోకి నెట్టేస్తోందని ఆరోపించారు. నిజంగా రైతులకు మేలు చేసే నిర్ణయమే అయితే ఆరు నెలలుగా ప్రభుత్వం ఎందుకు రహస్యంగా ఉంచిందని కవిత ప్రశ్నించారు. ఈఆర్‌సీ ప్రక్రియ వల్లే ఈ విషయం బయటకు వచ్చిందని, రైతుల అపోహల ను నివృత్తి చేసే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయలేదని విమర్శిం చారు. అసెంబ్లీలో చర్చించకుండా ప్రజలపై రుద్దాలని చూడటం ప్రభుత్వ దురుద్దేశానికే నిదర్శనమన్నారు. డిస్కమ్‌ల పరిస్థితి బాగాలేదని ప్రభుత్వమే చెబుతోందని, రైతులకు, లిఫ్ట్ ఇరిగేషన్‌కు, ఉచిత విద్యుత్‌కు ఇవ్వాల్సిన సబ్సిడీ మొత్తాలను ప్రభుత్వం చెల్లించకపోవడమే అసలు సమస్య అని కవిత పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.25 వేల కోట్ల నష్టాల్లో ఉన్న వ్యవస్థను కొత్త కంపెనీ పేరుతో తీసుకొస్తే ఎలా లాభాల్లోకి వస్తుందని ప్రశ్నించారు. డిస్కమ్‌ల మొత్తం నష్టాలు రూ.69 వేల కోట్లు ఉంటే, అందులో రూ.54 వేల కోట్లు ప్రభుత్వ బకాయిలేనని తెలిపారు. కొత్త రైతు డిస్కమ్‌కు 42 శాతం లోడ్ బదిలీ చేస్తామని చెబుతున్నప్పటికీ, మొత్తం 45 వేల మంది ఉద్యోగుల్లో కేవలం 2 వేల మందినే బదిలీ చేయాలని యోచించడం ప్రమాదకరమన్నారు. అందులోనూ చాలా మంది కార్యాలయ సిబ్బందేనని, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కోసం తగిన సిబ్బంది ఉండరని చెప్పారు. గతంలో నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న



ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ సెంటర్లను ఇప్పుడు తాలూకా స్థాయికి మార్చడం వల్ల మరమ్మతులకు నెలల సమయం పట్టే పరిస్థితి వస్తుం దని హెచ్చరించారు. ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం సరిగా ఉండదని, వీలింగ్ ఛార్జీల పేరుతో మరో రూ.6 వేల కోట్ల భారం మోపాలని చూస్తున్నారని కవిత ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త డిస్కమ్ వాయబుల్ కాదని స్పష్టం చేశారు. ముందుగా పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసి ఫలితాలు చూసిన తర్వాతే ఏ నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎనర్జీ ఆడిట్ పథకాలు గతంలో ఎక్కడా విజయవంతం కాలేదని గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించేందుకు తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు తీవ్రంగా శ్రమించారని, కానీ తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం జరిగిందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఉద్యోగులకు ప్రమోషన్లు ఇస్తూ, తెలంగాణ ఉద్యోగులను పక్కన పెట్టారని విమర్శించారు. జెన్‌కో, ట్రాన్స్‌కో, సదరన్ డిస్కమ్‌లలో ఆంధ్ర ఉద్యోగుల పెత్తనం కొనసాగుతోందని ఆరోపించారు. రైతు డిస్కమ్‌లో మాత్రం తెలంగాణ ఉద్యోగులకే ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరిన కవిత, రైతులు ఎప్పుడూ ప్రత్యేక డిస్కమ్ కావాలని అడగలేదన్నారు. ప్రస్తుత డిస్కమ్‌లలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్త సంస్థ పేరుతో రైతులపై భారాలు మోపడం సరికాదన్నారు. వ్యవసాయం ప్రభుత్వానికి రెండో ప్రాధాన్యమని చెప్పడం దారుణమని, ఆ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టబోమని చెప్పిన ప్రభుత్వం, కేంద్రం విధించిన షరతులను అమలు చేసే దిశగా అడుగులు వేస్తోందని కవిత ఆరోపించారు. యూనిట్‌కు రూ.6 ఖర్చయ్యే థర్మల్ పవర్ కొనుగోలు చేస్తూ, ఒక డిస్కమ్‌ను ప్రైవేట్ పరంగా మార్చే కుట్ర జరుగుతోందన్నారు. ఈ ప్రతిపాదన వ్యవసాయ రంగానికి శాపంగా మారుతుందని, ప్రభుత్వం వెంటనే వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. ఒకవేళ రైతు డిస్కమ్‌కు లైసెన్స్ మంజూరు చేస్తే రాష్ట్రంలోని ప్రతి రైతు వద్దకు వెళ్లి ప్రభుత్వ నిర్ణయాల వెనుక ఉన్న మోసాన్ని వివరిస్తామని కవిత స్పష్టం చేశారు.

## డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌కు ఆత్మీయ వీడ్కోలు

**30 ఏళ్ల సేవలను కొనియాడిన ఆసుపత్రి సిబ్బంది**

**ఆసిఫాబాద్ మే 29 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన ఎం.ఇందుమతి శర్మ దంపతులకు బుధవారం సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ మహోత్సవంలో ఆమెను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. 30 ఏళ్లకు పైగా నర్సింగ్ వృత్తిలో కొనసాగిన ఇందుమతి శర్మ నిబద్ధత, క్రమశిక్షణ, రోగుల పట్ల చూపిన ఆదరణ ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ముఖ్యంగా కోవిడ్ విపత్కర సమయంలో ప్రాణాలకు తెగించి ముందుండి సేవలందించారని గుర్తుచేశారు.



పదవీ విరమణ తర్వాత కూడా సమాజ సేవలో భాగస్వాములు కావాలని సిబ్బంది కోరారు. స్పందించిన ఇందుమతి శర్మ.. సహచర సిబ్బంది సహకారంతోనే 30 ఏళ్లు విజయవంతంగా విధులు నిర్వర్తించానని, అందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మాటూరి జయరాజ్, గుండా శ్యామ్, యాదగిరి, చిలివేరి రవీందర్, ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):**జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటిం చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నా రు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ సమీకృత జిల్లా కార్యాల యాల భవన సమావేశ మందిరంలో శుక్రవారం డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్‌టిసి, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్య లు తీసుకోవాలని తెలిపారు. రాహ్-వీర్ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారులపై ప్రమాదానికి గురైన క్షతగాత్రులను ఆసు పత్రికి తరలించేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం ద్వారా పారితోషకం అందజేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధం గా జిల్లాలో రహత్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రభుత్వాసు పత్రి, చెన్నూర్, బెల్లంపల్లి, లక్సెట్టిపేట సామాజిక ఆరోగ్య కేంద్రా లు, మెడిలైఫ్, టచ్, అభయ, ఆరోగ్యశ్రీ ప్రైవేటు ఆసుపత్రులలో జాతీయ రహదారులపై ప్రమాదానికి గురైన క్షతగాత్రులకు ఉచిత వైద్య సదుపాయాలు అందిస్తున్నామన్నారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబం ధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదుపు తప్పిన, ఓవర్‌లోడెడ్, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారుల వద్ద జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రతి మండలం, గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, ఓవర్ లోడింగ్ వాహనాల వివరాల ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. రహదారుల పై సంచరించే పశువులను ప్రత్యేక గోశాలలకు తరలించాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల లో కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్‌లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్‌లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని అన్నారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు సమ ప్రాధాన్యం

క్రమశిక్షణ, సమష్టి తత్వమే సింగరేణి బలం

సింగరేణి సంస్థ డా.బుద్ధప్రకాష్ జ్యోతి



**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):**సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు సమ ప్రాధాన్యం ఇస్తున్నదని సంస్థలో క్రమశిక్షణ, సమష్టి తత్వమే సింగరేణి బలమని చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సీఎండీ డా. బుద్ధప్రకాష్ జ్యోతి కీలక వాఖ్యలు చేశారు . సింగరేణి పర్యటన లో భాగంగా సీఎండీ డా. బుద్ధప్రకాశ్ జ్యోతి శుక్రవారం రామగుండం-1 ఏరియాలో విస్తృతంగా పర్యటించి గనుల ఉత్పత్తి, ఉద్యోగుల సంక్షేమం, భద్రతా చర్యలపై, సంస్థ కల్పిస్తున్న వివిధ సౌకర్యాలపై సమీక్షను నిర్వహించారు. పర్యటనలో భాగంగా సీఎండీ జీడీకే-11 ఇన్క్లైన్ గనిలో ఉద్యోగులు, అధికారులు, కార్మికులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి సంస్థ అభివృద్ధికి సంబంధించిన సూచనలు కోరారు. ఈ సందర్భంగా సంస్థ ప్రస్తుత పరిస్థితులు, బొగ్గు ఉత్పత్తి పెంపు, ఉత్పాదకత, నాణ్యత మెరుగుదల మరియు భవిష్యత్తు ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. సింగరేణి సంస్థకు ఉన్న అపార అనుభవం, క్రమశిక్షణ, సమష్టి పనితత్వం సంస్థను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉత్పత్తి పెంపుతో పాటు ఉద్యోగుల సంక్షేమం, భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గనిలో ఏర్పాటు చేసిన 5వ మ్యాన్ రైడింగ్ సిస్టమ్ను సీఎండీ ప్రారంభించారు. ఈ వ్యవస్థ ద్వారా గని ఉపరితలం నుంచి భూగర్భ పనిస్థలాలకు ఉద్యోగులు సురక్షితంగా, వేగంగా, సౌకర్యవంతంగా చేరుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. దీని వల్ల కార్మికుల శారీరక శ్రమ తగ్గుతుందని చెప్పారు. మ్యాన్ రైడింగ్ సిస్టమ్ ఏర్పాటులో మరియు ఇతర అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులను సీఎండీ అభినందించి సన్మానించారు. వారి అంకితభావం, కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ, జీడీకే-11 గని సింగరేణిలో ఉత్పాదకత అలాగే మెకనైజేషన్ పరంగా రెండవ అతిపెద్ద గని అని, ఆధునిక యంత్రాలను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంతో పాటు ఆపరేషన్ వ్యయాలను తగ్గించాలని అధికారులకు సూచించారు. డైరెక్టర్ (ప్రాజెక్ట్స్అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, అందరూ సమష్టిగా కృషి చేసి గనిని జీరో లాస్ స్థాయికి తీసుకెళ్లి లాభదాయకంగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఒక మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టును భవిష్యత్తులో 1.5 మిలియన్ టన్నుల స్థాయికి అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని అన్నారు. తదుపరి సీఎండీ డా.బుద్ధప్రకాష్ జ్యోతి జీడీకే-5 ఓపెన్కాస్ట్ గనిని సందర్శించి బొగ్గు, ఓవర్బర్డెన్ ఉత్పత్తి, రవాణా, యంత్రాల వినియోగం మరియు ఉత్పాదకతపై సమీక్ష నిర్వహించారు. భద్రత, సామర్థ్యం, నాణ్యతను కాపాడుతూ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం-1 ఏరియాలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన క్రీడా, వినోద సౌకర్యాలను పరిశీలించారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం కోసం క్రీడలు మరియు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలని సూచించారు. తదుపరి రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతా ప్రమాణాలు, నాణ్యత, వ్యయ నియంత్రణ చర్యలు మరియు భవిష్యత్తు లక్ష్యాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. అన్ని ఏరియాలు సమన్వయంతో పనిచేస్తూ కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆదేశించారు. అలాగే జీఎం కార్యాలయంలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల పనితీరు గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వి. సీతారామయ్య, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సి వి ఓ (కోల్ మూవ్మెంట్) బి. వెంకన్న, జీఎం (సీడీఎన్) అండ్ మార్కెటింగ్ టి. శ్రీనివాస్, రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ మధుసూదన్, రామగుండం-2 ఏరియా ఇన్ఛార్జ్ జనరల్ మేనేజర్ రాముడు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ విభాగాల శాఖాధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి సీఎండీకి ఘన స్వాగతం



**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):**రామగుండం పర్యటనకు విచ్చేసిన సింగరేణి సీఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఐఏఎస్‌కు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో దాదాపు 200 మంది ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. సింగరేణి సీఎండీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రామగుండం ప్రాంతానికి వచ్చిన సందర్భంగా ఆర్జీ-2 రెస్క్యూ స్టేషన్ వద్ద పూలమాలలతో స్వాగతం పలికి, సింగరేణి కార్మికుల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ బోర్డు నిర్వహణలో పారదర్శకత, మారుపేర్ల మార్పు సమస్యల పరిష్కారం, పర్క్స్ పై ఐటీ మాఫీ, సొంత ఇంటి పథకం అమలు తదితర కీలక అంశాలను సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, ధర్మపురి, కాంపల్లి సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, అక్రమ్, ఏనుగు రవీందర్ రెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, వైస్ ప్రెసిడెంట్లు దాస్, సదానందం, కోట రవీంద్ర రెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, భూమయ్య, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు రాజేందర్, పోచయ్య, అలాగే సెంట్రల్ నాయకులు గద్దం తిరుపతి, సలిగామా మల్లేష్, నవీన్, మంద రమేష్, జక్కుల దామోదర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీనివాస్, కొంగర రవీందర్, కిషన్ నాయక్, అవినాష్, మల్లికార్జున్, ఉయ్యాల కుమారస్వామి, రామారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఐఎన్టీయూసీ కార్యకర్తలు హాజరై కార్మికుల ఐక్యతను చాటిచెప్పారు.

# యశోద హాస్పిటల్స్‌కు జుజమీలో అంతర్జాతీయ ప్లాటినం అవార్డు

హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ డాక్టర్ సిద్ధార్థ




**మంచిర్యాల ప్రతినిధి మే 29 ప్రజాజ్యోతి** దరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ, ఎక్స్ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ నుండి లైఫ్ సపోర్ట్ ఎక్సలెన్స్ కోసం అత్యున్నత స్థాయి ప్లాటినం అవార్డును అందుకుందని హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ డాక్టర్ సిద్ధార్థ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నార్త్ ఇన్ హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపుతో, యశోద హాస్పిటల్స్ భారతదేశం లోనే ఏకైక ప్లాటినం-సర్టిఫైడ్ జుజమీ సెంటర్‌గా నిలిచింది. యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ, ఎక్స్ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ నుండి లైఫ్ సపోర్ట్ ఎక్సలెన్స్ కోసం అత్యున్నత స్థాయి ప్లాటినం అవార్డును అందుకున్నట్లు ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ద్వారా, యశోద హాస్పిటల్స్ భారతదేశంలోనే ఏకైక ప్లాటినం-సర్టిఫైడ్ జుజమీ సెంటర్‌గా నిలిచింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత స్థాయి ఎక్స్ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్‌ను అందించే ఉన్నత స్థాయి కేంద్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ప్లాటినం గుర్తింపు రోగి భద్రత, క్లినికల్ ఎక్సలెన్స్ మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు మా నిబద్ధతకు నిదర్శనమని యశోద హాస్పిటల్స్ క్రిటికల్ కేర్ ఎండి డాక్టర్ సిద్ధార్థ్ పేర్కొన్నారు. జుజమీ అనేది ఆధునిక వైద్యంలో అత్యంత సంక్లిష్టమైన లైఫ్-సపోర్ట్ థెరపీలలో ఒకటి అని, ఈ గౌరవం మా ప్రోటోకాల్‌లు, ఫలితాలు, మల్టీడిసిప్లినరీ టీమ్‌వర్క్ మరియు నిరంతర శిక్షణ యొక్క బలాన్ని ధృవీకరిస్తుందని ఆయన తెలిపారు. అనేది గుండె లేదా ఊపిరితిత్తుల వైఫల్యం వంటి అత్యంత తీవ్రమైన పరిస్థితులలో రోగుల ప్రాణాలను కాపాడటానికి ఉపయోగించే ఒక అధునాతన సాంకేతికత. ఈసీపీఆర్ కు స్పందించని సందర్భాలలో జుజమీ ఒక ప్రత్యామ్నాయంగా పనిచేస్తుందని, మా ఆసుపత్రిలో 200 పడకలు ప్రత్యేకంగా ఇన్ఫెక్షన్ సోకకుండా వేరువేరుగా ఏర్పాటు చేయబడ్డాయని, ఇది రోగులు వేగంగా కోలుకోవడానికి దోహదపడుతుందని డాక్టర్ వెంకట్ రామన్ కోలా వివరించారు. ప్లాటినం-సర్టిఫైడ్ జుజమీ సెంటర్‌గా, యశోద హాస్పిటల్స్ ఇన్ఫాంట్ జుజమీ మరియు కాంప్లెక్స్ మల్టీ-ఆర్గాన్ సపోర్ట్‌తో సహా సమగ్ర జుజమీ సేవలను అందిస్తుంది. ఈ సేవలకు అత్యంత అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్లు, పెర్ఫ్యూషనిస్టులు, ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్లు మరియు స్పెషలైజ్డ్ నర్సుల బృందం మద్దతు ఇస్తుంది. అత్యాధునిక కేర్, ప్రపంచ-స్థాయి ట్రాన్స్‌ప్లాంట్ ఎయిర్ అంబులెన్స్ సేవలు యశోద హాస్పిటల్స్ అందిస్తోందని డాక్టర్ సిద్ధార్థ తెలిపారు.

## చెన్నూర్‌లో విత్తనాలు, ఎరువుల దుకాణాల తనిఖీలు

నకిలీ విత్తనాలపై ప్రత్యేక దృష్టి.. నిబంధనలు పాటించాలని వ్యాపారులకు హెచ్చరిక



**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీఈ, ఏఓ అధికారులతో కలిసి శుక్రవారం విత్తనాలు, ఎరువుల దుకాణాలు, గోదాములపై విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. దుకాణాల్లో నిల్వ ఉంచిన విత్తనాల బిల్లులు, లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, నిల్వ విధానం తదితర అంశాలను పరిశీలించారు. నకిలీ విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనుమానాస్పద విత్తనాలను విక్రయించినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. రైతులు ధృవీకరించిన దుకాణాల నుంచే విత్తనాలను కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతులను మోసం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని చెన్నూర్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బన్సీలాల్ తెలిపారు

## 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్

జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్



**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో శుక్రవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, అంగన్‌వాడీ టీచర్లకు చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ ప్రాముఖ్యతతో పాటు, శిశువు జీవితంలోని మొదటి 1000 రోజుల కీలకతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు, మేధో వికాసానికి ఈ కాలం అత్యంత ముఖ్యమని తెలిపారు. పోషకాహార లోప నిర్మూలన, పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని అంగన్‌వాడీ టీచర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్, తల్లి సంరక్షణ, పోషకాహారం, చిన్నారుల ఆరోగ్యంపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించి, అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రదర్శించేందుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ప్రాజెక్టు అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రతుకు భారమవుతున్న ఆటో డ్రైవర్లు



**తాండూర్ మే 29** ప్రజాజ్యోతి తాండూర్ మండల్ ఐబి ఫ్లైఓవర్ కింద తాండూర్ ఆటో కార్మిక సహకారంతో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా ఆధ్వర్యంలో పెరిగిన డీజిల్ ధరలపై జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు వలన నష్టపోతున్న ఆటో కార్మికులకు మూల్గే నక్క మీద తాటి పండు పడ్డట్టు కేంద్ర ప్రభుత్వం డీజిల్ చార్జీలు పెంచడం వల్ల ఆటో డ్రైవర్ల బతుకులు అగమ్య గోచరంగా మారాయని బి ఆర్ టి యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హబీబ్ పాష ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి డీజిల్ ధరలు తగ్గించాలని లేదా సింగరేణి సంస్థకు ఆర్టీసీ సంస్థకు ఎలాగైతే సబ్సిడీ ఇస్తున్నారు అదేవిధంగా ఆటో కార్మికులకు కూడా డీజిల్ లో రాయితీ ఇవ్వాలని అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తీసుకునే జీఎస్టీలను తగ్గించి రేయితీ ఇవ్వాలని రాబోయే 10 రోజుల్లో పాఠశాలలు ప్రారంభమయ్య తరుణంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న మాకు మీరిచ్చే సబ్సిడీ లేదా డీజిల్ రేట్ తగ్గించడం నిప్పుల మీద నీళ్లు చదివినట్టుగా ఉంటుందని దయచేసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మా బాధను అర్థం చేసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి డీజిల్ ధరలు నియంత్రించకపోతే భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఇంటిని ముట్టడించడానికి కూడా సిద్ధమని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మరఅన్న చెప్పిన విధంగా వారి ఆదేశాలను గౌరవించి అసెంబ్లీ ముట్టడికి కూడా సిద్ధంగా ఉంటామని మంచిర్యాల జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షుడు మహమ్మద్ హబీబ్ పాషా అన్నారు ఈ కార్యక్రమం లో బి ఆర్ టి యు మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు హబీబ్ పాషా గారు వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నం శ్రీనివాస్ అధికార ప్రతినిధి వేల్పుల శంకర్ మరియు తాండూరు మండలంలోని ఆటో కార్మికులందరూ పాల్గొన్నారు

# ఎస్టిపిపి లో సింగరేణి సిఎండి డా. బుద్ధ ప్రకాశ్ జ్యోతి పర్యటన





**మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి):** సింగరేణి సిఎండి డా. బుద్ద ప్రకాశ్ జ్యోతి, ఐఏఎస్, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి సిఎండి డా. బుద్ద ప్రకాశ్ జ్యోతి కు పూల మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిఐఎస్ఎఫ్ పోలీసు బృందం సిఎండి కు గౌరవ వందనం చేసింది. ప్లాంట్ పరిసరాల్లో మొక్కను నాటారు. ఈ సందర్శనలో భాగంగా సిఎండి డా. బుద్ద ప్రకాశ్ జ్యోతి 1ఐ800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. అలాగే 1ఐ800 మెగావాట్ల ప్లాంట్ లో భాగస్వాములైన బీహెచ్ఈఎల్, కెపిసి మరియు పవర్మెక్ కంపెనీల అధికారులతో సమావేశమై నిర్మాణ పురోగతిపై చర్చించారు. అనంతరం 1ఐ800 మెగావాట్ల ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్ ప్లానింగ్ డయాగ్రామ్ ద్వారా ప్రాజెక్ట్ పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా మూడో యూనిట్ లో భాగంగా నిర్మించిన సేఫ్టీ కంట్రోల్ రూమ్ ను సిఎండి ప్రారంభించారు. తదనంతరం సిఎండి ప్లాంట్ ను సందర్శించి, ప్లాంట్ మోడల్ ద్వారా పనితీరును పరిశీలించారు. ఈడి సిహెచ్ చిరంజీవి ప్లాంట్ కార్యకలాపాలను వివరించగా, మెయిన్ కంట్రోల్ రూమ్ లో ఇంజనీర్లు రెండు యూనిట్ల ద్వారా జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి, ప్రొడక్షన్ మరియు ఇతర సాంకేతిక వివరాలను తెలియజేశారు. అనంతరం సిఎండి ఎఫ్జిడి (ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్) ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. తదుపరి పరిపాలన భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అధికారులతో సమావేశమైన సిఎండి డా. బుద్ద ప్రకాశ్ జ్యోతి, ప్రస్తుతం కొనసాగుతున్న 1ఐ800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాలని అధికారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ (పి అండ్ పి) కే వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం. తిరుమల రావు, ఈడి (కోల్ మూవ్ మెంట్) అండ్ సివిఓ వెంకన్న జాదవ్, ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి, జిఎం ఎం. నరసింహ రావు, జిఎం (పిసిఎస్) అండ్ (ఓ అండ్ ఎం) ఎం. మదన్ మోహన్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ సత్యనారాయణ, డీజీఎం (ఫైనాన్స్) బి. శ్రీధర్, 1ఐ800 మెగావాట్ల ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్, డీజీఎం వీర బ్రహ్మం, డీజీఎం (ఆపరేషన్స్) సంతోష్ కుమార్, డీజీఎం (పర్సనల్) కిరణ్ బాబు, ఎస్వో టు ఈడి వెంకటయ్య, మేనేజర్ ఫారెస్ట్ చంద్రమణి, డా. బి. జానకి, ఎస్ఈ (సివిల్) రాము తదితర అధికారులు, బీహెచ్ఈఎల్ అధికారులు మరియు వివిధ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్టిపిపి పనితీరుపై సిఎండి సంతృప్తి

**800 మెగావాట్ల యూనిట్ పనుల పరిశీలన**



**జైపూర్ మే 29:** ప్రజా జ్యోతి జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను సింగరేణి సిఎండి డా. బుద్ద ప్రకాశ్ జ్యోతి శుక్రవారం పరిశీలించారు. ప్లాంట్‌కు చేరుకున్న సిఎండికి ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం ప్లాంట్ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను తెలియజేశారు. పర్యటనలో భాగంగా సిఎండి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 1-800 మెగావాట్ల యూనిట్ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాజెక్టులో భాగస్వామ్య సంస్థలైన బీహెచ్ఈఎల్, కెపిసి, పవర్మెక్ సంస్థల అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్ ప్లానింగ్ డయాగ్రామ్ ద్వారా నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో వివరించారు. మూడో యూనిట్‌లో ఏర్పాటు చేసిన సేఫ్టీ కంట్రోల్ రూమ్‌ను సిఎండి ప్రారంభించారు. తదనంతరం ప్లాంట్‌లోని వివిధ విభాగాలను సందర్శించిన సిఎండికి ఈడి సిహెచ్ చిరంజీవి ప్లాంట్ మోడల్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి విధానం, ప్లాంట్ పనితీరు గురించి వివరించారు. మెయిన్ కంట్రోల్ రూమ్‌లో రెండు యూనిట్ల ద్వారా జరుగుతున్న విద్యుత్ ఉత్పత్తి, ప్రొడక్షన్ సామర్థ్యం, సాంకేతిక అంశాలను ఇంజనీర్లు వివరించారు. అనంతరం ఎఫ్జీడి (ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్) ప్లాంట్ నిర్మాణ పనులను కూడా సిఎండి పరిశీలించారు. అనంతరం పరిపాలన భవనంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న సిఎండి డా. బుద్ద ప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న 1-800 మెగావాట్ల యూనిట్ నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు ఇదే ఉత్సాహంతో సమన్వయంతో పనిచేసి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ (పి అ పి) కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్(ఈ ఎం) ఎం. తిరుమలరావు, ఈడి (కోల్ మూవ్‌మెంట్) సీవీవో వెంకన్న జాదవ్, ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి, జీఎం ఎం.నరసింహారావు, జీఎం ఎం.మదన్ మోహన్, డీజీఎం బి. శ్రీధర్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎం.వి.వేణుగోపాల్, డీజీఎంలు, ఇంజనీర్లు, బీహెచ్ఈఎల్ మరియు వివిధ ఏజెన్సీల అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయం అవసరం

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### కేసుల విచారణ, శిక్షల శాతం పెంపుపై సీపీ అంబర్ కిషోర్ ఝా సమీక్ష



మంచిర్యాల, 29, మే (ప్రజా జ్యోతి): పోలీసులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల మధ్య సమన్వయం అవసరమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదయ్యే కేసుల విచారణ లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూట ర్ల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో నమోదయ్యే వివిధ రకాల కేసుల్లో దర్యాప్తు ప్రారంభం నుంచి కోర్టు విచారణ పూర్తయ్యే వరకు ఎదురయ్యే అంశాలు, సమస్యలపై గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్టు లైజన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, కేసుల విచారణలో నిందితులకు శిక్షలు పడేలా చేయడంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర కూడా అత్యంత కీలకమని అ న్నారు. ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జ్‌షీట్ దాఖలు వరకు జరిగే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కోర్టులో విచారణ సమయం లో అవసరమైన సాక్ష్యాధారా లు, సాక్షులను సరైన విధంగా సమర్పించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తు సమయంలో బాధితుల వాంగ్మూలాలను నమోదు చేసే వేళ పూర్తి జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంలో ఎక్కడైనా సమన్వయ లోపాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా నిందితులకు శిక్షలు పడేలా చర్యలు చేపడితేనే బాధితులకు నిజమైన న్యాయం జరుగుతుందన్నారు న్యాయాధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ నేరస్తులకు తప్పనిసరిగా శిక్షలు పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో మరింత సమర్థవంతమైన న్యాయ వ్యవస్థ కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్, బాబురావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.

# జైలుకు వెళ్తే గోల్డ్ మెడల్ కార్యకర్తలకు బాల్క సుమన్ చెడు సంకేతాలు

**బాల్క సుమన్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం**

**అభివృద్ధిని అడ్డుకునేందుకే పన్నుతున్న కుట్ర**

**డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి**



**రామకృష్ణాపూర్, మే 29(ప్రజా జ్యోతి):** మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిగజారుడు రాజకీయాలు చేస్తూ, చెన్నూర్ నియోజక వర్గంలో భయాందోళనలు సృష్టించడానికి కుట్ర పన్నుతున్నారని మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. రామకృష్ణాపూర్ కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎన్ని కల్లో ఓడిపోయిన బాల్క సుమన్, సింగరేణి,రైల్వే ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తలను రెచ్చగొడుతు న్నారని మండిపడ్డారు. ఆస్తుల ధ్వంసం కేసుల్లో జైలుకు వెళ్లినా 'గోల్డ్ మెడల్' సాధించినట్లు భావించాలని కార్యకర్తలకు చెడు భావజాలాన్ని నూరిపోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి నాయకత్వంలో చెన్నూర్ అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేకనే ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి మిలిటెంట్ పనులకు వ్యూహం పన్నారని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్రబెల్లి రాజేష్,గోపు రాజం మాట్లాడుతూ ప్రజలను, ప్రభుత్వ ఆస్తులను నష్టపరచాలని చూస్తే సింగరేణి కార్మిక బిడ్డలు బాల్క సుమన్‌కు తగిన బుద్ధి చెప్పి, చెన్నూర్ నుంచి తరిమికొట్టడం ఖాయమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పల్లె శ్రీదేవి, దాముఖ శిరీష రమేష్, ఎల్పుల సత్యనారాయణ, సత్యపాల్, పైడాకుల శ్రీనివాస్, కాసార్ల ప్రకాష్, మేకల సురేందర్, భైర మల్లేష్, నర్రా శ్రీను, మాదాసు రాజ్ కుమార్, నాగుల రాజ కుమార్, కుర్మ సురేందర్, ఇప్ప అశోక్, నక్క శ్రీనివాస్, నవీన్, బోనగిరి రవీందర్, మహిళ నాయకురాళ్లు పుష్ప, దీప, సృజన తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ చొరవతో చెట్ల పొదలు తొలగింపు



**రామకృష్ణాపూర్, మే 29(ప్రజా జ్యోతి):**పట్టణంలోని శివాజీనగర్, హనుమాన్‌నగర్ పోచమ్మగుడి రహదారిపై దట్టంగా పెరిగిన పిచ్చిచెట్లను శనివారం తొలగించారు. ఈ మార్గంలో పొదల కారణంగా పాఠశాల విద్యార్థులు, బాటసారులు ఇబ్బందులు పడుతున్నారని, పాములు, అడవి పందుల భయం ఎక్కువగా ఉందని స్థానికులు 11వ వార్డు కౌన్సిలర్ బొమ్మ భూమన్న గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన తక్షణమే స్పందించి ట్రాక్టర్ సాయంతో చెత్తాచెదారాన్ని, చెట్లను తొలగింపజేసి రహదారిని శుభ్రం చేయించారు. సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





మంచిర్యాల/ కాగజ్ నగర్, 29,మే (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జూన్ 1న ప్రారంభంకానున్న రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి సంబంధించి ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించనున్న సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హరిత, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సభను ప్రజలు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సభా ప్రాంగణంలో వేదిక ఏర్పాటు, పార్కింగ్, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ డీసీసీ అధ్యక్షులు విశ్వ ప్రసాద్ రావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధు లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

నిరసన కార్యక్రమం చేపట్టిన

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య



ఖానాపూర్ మే 29 (ప్రజా జ్యోతి ) పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలతో వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త మాస్ లైన్ పిలుపు మేరకు ఖానాపూర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నందిరామయ్య ఆధ్వర్యంలో పట్టణంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు ఎలాంటి ధరలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి తీరా ఎన్నికల తర్వాత మాట మార్చి విపరీతంగా పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచిందని మరోవైపు సర్ పేరుతో ఓట్ల తొలగింపుకు కుట్ర చేస్తుందని అన్నారు మోడీ మాయ మాటలను కుట్రలు కుతంత్రాలను మతం ముసుగులో చేస్తున్న విభజన రాజకీయాలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు పెంచిన పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను దించేదాకా అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని రామయ్య పిలుపునిచ్చారు ఈ నిరసన కార్యక్రమంలో మాస్ లైన్ ఖానాపూర్ మండల నాయకులు జక్కుల రాజన్న, అడ్డగట్ల శంకర్, పెందూర్ మోహన్, బీరు సావు, గోనె లచ్చన్న, అభి యాదవ్, నర్సింగరావు, లింగాల శంకర్, అను మచ్చ, మనోహర్, ఆదిత్య, వర్మ, పూసం లక్ష్మణ్, మడావి దేవరావు, నరసన్న, తానాజీ, బాజీరావు, గోనె రాజలింగు, రేగుల గంగన్న, తదితరులు పాల్గొన్నారు

# అడ్మిషన్ కోసం ఉపాధి సిబ్బందితో బీర్బంది పాఠశాల ఉపాధ్యాయులు



ఖానాపూర్ మే 29( ప్రజా జ్యోతి ) ఖానాపూర్ మండలంలోని బీర్ నంది గ్రామ ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు శుక్రవారం ఉదయం ఉపాధి సిబ్బంది తో బీర్బంది పాఠశాల ఉపాధ్యాయులు కలిసి అడ్మిషన్ల పై చర్చించారు ప్రీ ప్రైమరీ 3ఏండ్ల నుండి 5వరకు విద్యార్థుల కొరకు నర్సరీ, ఇంగ్లీష్ ఎల్కేజీ యూకేజీ తో పాటు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియము, ప్రైమరీ స్కూల్, అదేవిధంగా 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల లో ఇంగ్లీష్ మీడియము అడ్మిషన్స్ ప్రారంభం కానున్నట్లు తల్లిదండ్రులకు , గ్రామస్తులకు వివరించారు ప్రభుత్వ పాఠశాల లో గల సౌకర్యాలు సైతం విద్యార్థులకు అనుగుణంగా ఉన్నాయన్నారు ఇందులో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జి ఎల్ వి ప్రసాద్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రవీందర్,రాజు ఐకెపి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కార్డియాలజీ (సివిటి) కోర్స్ లో వెలువడిన మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచి

కాలేజీ స్థాయిలో 1 ర్యాంకును అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో.3 ర్యాంక్ ను సాధించిన

దళిత ముద్దుబిడ్డ మల్లేపల్లి అంజలిని ఘనంగా సన్మానించి సత్కరించిన: మహానాడు నాయకులు, జిల్లా అధ్యక్షులు పరస వెంకటేష్,ప్రధాన కార్య దర్శి తౌటి తిరుపతి:

మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్ ప్రతినిధి (ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలో మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మల్లెపల్లి అంజలికి ఘన సన్మానం, కాగజ్ నగర్ మండలం పెట్రోల్ పంప్ ఏరియా టీచర్స్ కాలనీకి చెందిన దళిత ముద్దుబిడ్డ మల్లేపల్లి అంజలి వరంగల్ ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీలో కార్డియాలజీ (సివిటి) కోర్స్ మొదటి సంవత్సరం చదువుతూ.. వెలువడిన ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాలేజీ స్థాయిలో మొదటి ర్యాంకు రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించడంతో దళిత అమ్మాయి అంజలి ని మాల మహానాడు జిల్లా కమిటీ సభ్యులు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.అనంతరం మాల మహానాడు జిల్లా కమిటీ అధ్యక్షులు,పరస వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి మాట్లాడుతూ.. మన కులంలో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మాల మహానాడు సంఘం తరపున గుర్తింపు ఉంటుందని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకు వచ్చి కష్టపడి చదివినందు కు అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో పట్టుదలతో చదివి ఉన్నత విద్యాభ్యాసించి రాష్ట్ర, స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాలని సూచించా రు.పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలిచి మంచి పదవులు చేపట్టాలని నిలవాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి, గోపి,జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి రాజు, మొగిలి,వెంకటేష్,కడారి శ్రీనివాస్,ఎడ్ల శ్రీనివాస్, చిట్టి, నరేష్,మాల మహానాడు యువకులు, తదితరులు పాల్గొన్నారు

## రెండు బోర్వెల్స్ లను మరమ్మతులు చేయించి తాగునీటి సమస్యకు పరిష్కరించినఎల్కపల్లి గ్రామ సర్పంచ్ భక్తు రామచందర్



మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని పెంచిక ల్పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో ప్రజలకు త్రాగే నీళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ సర్పంచ్ భక్తు రామచందర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామంలోని రామాలయం సమీపంలోని బోర్‌వెల్‌తో పాటు మరో బోర్‌వెల్ మరమ్మతు పనులను స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతి న పూర్తి చేయించారు.కొన్ని రోజులుగా ఉపయోగంలో లేకపోయి న ఈ రెండు బోర్‌వెల్స్‌ను మరమ్మతు లు చేయించి తిరిగి ప్రజల కు అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గ్రామ ప్రజలకు తాగునీటి అవసరాలు సులభంగా తీర్చుకునే పరిస్థితి ఏర్పడింది. గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం లో సర్పంచ్ భక్తు రామ చందర్ ఎప్పుడూ ముందుంటారని గ్రామ స్థులుఅభినందిస్తున్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సౌకర్యాల కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# కార్డియాలజీ (సివిటి) కోర్స్ లో వెలువడిన మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచి

### కాలేజీ స్థాయిలో 1 ర్యాంకును అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో.3 ర్యాంక్ ను సాధించిన దళిత ముద్దుబిడ్డ మల్లేపల్లి అంజలిని ఘనంగా సన్మానించి సత్కరించిన: మహానాడు నాయకులు, జిల్లా అధ్యక్షులు పరస వెంకటేష్,ప్రధాన కార్య దర్శి తౌటి తిరుపతి:

**మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్ నియోజకవర్ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలో మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మల్లెపల్లి అంజలికి ఘన సన్మానం, కాగజ్ నగర్ మండలం పెట్రోల్ పంప్ ఏరియా టీచర్స్ కాలనీకి చెందిన దళిత ముద్దుబిడ్డ మల్లేపల్లి అంజలి వరంగల్ ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీలో కార్డియాలజీ (సివిటి) కోర్స్ మొదటి సంవత్సరం చదువుతూ.. వెలువడిన ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాలేజీ స్థాయిలో మొదటి ర్యాంకు రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించడంతో దళిత అమ్మాయి అంజలి ని మాల మహానాడు జిల్లా కమిటీ సభ్యు లు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మాల మహానాడు జిల్లా కమిటీ అధ్యక్షులు,పరస వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి మాట్లాడుతూ.. మన కులంలో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మాల మహానాడు సంఘం తరపున గుర్తింపు ఉంటుందని అన్నారు. అదేవిధంగా తల్లిదండ్రు లకు మంచి పేరు తీసుకు వచ్చి కష్టపడి



చదివినందు కు అభినందించడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో పట్టుదలతో చదివి ఉన్నత విద్యాభ్యాసించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాలని సూచించా రు.పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో నిలిచి మంచి పదవులు చేపట్టాలని నిలవాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి, గోపి,జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి రాజు, మొగిలి,వెంకటేష్,కదారి శ్రీనివాస్,ఎల్ల శ్రీనివాస్, చిట్టి, నరేష్,,మాల మహానాడు యువకులు, తదితరులు పాల్గొన్నారు

# రైతుల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

--వర్షాల నేపథ్యంలో జినింగ్ కేంద్రాల పరిశీలన

--తక్షణమే లారీలు వచ్చేలా చొరవ

**నేరడిగొండ, మే 29 (ప్రజాజ్యోతి):** అకాల వర్షాల నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని, బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భరోసా ఇచ్చారు. శుక్రవారం నెరడిగొండ మండల కేంద్రంలో గల జొన్న, మొక్కజొన్న కొనుగోలు జిన్నింగ్ కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల, కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్న రైతులతో ఎమ్మెల్యే స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. లారీలు రాకపోవడం వల్లే ధాన్యం తరలింపు ఆలస్యమవుతోందని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.. లారీ ఓనర్లతో ఫోన్లో మాట్లాడి, వెంటనే 10 లారీల రవాణా సౌకర్యం కల్పించేలా చొరవ చూపారు.అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విలేకరులతో మాట్లాడుతూ.. అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేస్తోందని మండిపడ్డారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదన్నారు.



రైతుబంధు ఇవ్వకపోగా, ఎంతో కష్టపడి పండించిన పంటను వర్షాల పాలవుతుంటే పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ ప్రతి రైతు వెనుక ఉంటుందని, రైతుల హక్కుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చిత్రు, స్థానిక ఎంపీడీవో, సర్పంచ్ నీలిమ రవీందర్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ నాయకులు శివారెడ్డి, ప్రతాప్, సుజీల్, స్వామి, శ్రీధర్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశాలు

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య

**మే 29,సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం జూన్ 20వ తేదీన నిర్వహించ నున్న జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం జూన్ 3వ తేదీ ఉదయం 11 గంటలకు బార్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, బీమా సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులతో, సాయంత్రం 4 గంటలకు పోలీసు, ఆబ్కారీ, అటవీ శాఖల అధికారులతో జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన భవనంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూ సమస్యల కేసులు,వివాహం, కుటుంబ కలహాల కేసులు, మోటార్ వెహికల్ ప్రమాద కేసులు, ఎన్.ఐ. యాక్ట్, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులతో పాటు ఇతర కాంపౌండబుల్ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

## అంతర్జాతీయ ప్లాటినం అవార్డు

హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ డాక్టర్ సిద్ధార్థ

**మంచిర్యాల ప్రతినిధి మే 29 ప్రజాజ్యోతి** దరాబాద్‌లోని యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ, ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ నుండి లైఫ్ సపోర్ట్ ఎక్సలెన్స్ కోసం అత్యున్నత స్థాయి ప్లాటినం అవార్డును అందుకుందనీ హైటెక్ సిటీ క్రిటికల్ కేర్ డాక్టర్ సిద్ధార్థ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నార్త్ ఇన్ హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపుతో, యశోద హాస్పిటల్స్ భారతదేశం లోనే ఏకైక ప్లాటినం –సర్టిఫైడ్ ఇఎల్‌ఎస్‌ఓ సెంటర్‌గా నిలిచింది. యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ, ఎక్స్‌ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్

## నాయకుల ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా

**తాండూరు మే 29 ప్రజాజ్యోతి** బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలానికి మంజూరు అయిన జూనియర్ కళాశాల ను వెంటనే ప్రారంభించాలి అని డిమాండ్ చేస్తూ తాండూరు మండలంలోని జాతీయ రహదారిపై జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ అధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ బెల్లం పల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో జూనియర్ కళాశాలలు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు గత సంవత్సరం హంగు ఆర్భాటాలతో తాండూరు మండలానికి జూనియర్ కలశాల మంజూరు చేసిన కూడా నేటి వరకు తరగతులు ప్రారంభం చేయలేదు అని కేవలం పేపర్లకు పరిమితం అయిన కూడా ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానిక

## జిల్లా గిరిజనుల సమస్యలు పరిష్క రించండి గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ను కోరిన సిర్పూర్(టి) ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ రావు



**మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనానికి విచ్చేసిన తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు మర్యాద పూర్వకంగా కలిసిన సిర్పూర్(టి) శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ రావు.ఈ సందర్భం గా వారికి వినతిపత్రం సమర్పించి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజనులుఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు.రాజ్యాంగం లోని 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజనుల హక్కు లకు సంరక్షకులుగా గవర్నర్ వ్యవహరిస్తారని తెలిపారు.మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక అనేకమంది గర్భిణీ స్త్రీలు సకాలంలో ఆసుపత్రుల్లో చేరలేక పోతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను దామాషా నిష్పత్తి ప్రకారం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెసా చట్టాన్ని పకడ్బందీ గా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల్లో వైన్ షాపులను కట్టడి చేయాలని అన్నారు. అదేవిధంగా లోక్ భవన్లో ట్రైబల్ సెల్ ఏర్పాటు చేసి గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన గవర్నర్ తగు చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారని సిర్పూర్ (టి)ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ శాసన సభ్యులు కోవా లక్ష్మి, ఎమ్మెల్సీ దండే విటల్, కలెక్టర్ హరిత, గవర్నర్ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఎస్పీ నికితా పంత్, ఐటిడిఏ పి.ఓ మకరందు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు లో కార్మికుల శ్రమను దోస్తున్న జెకె యాజమాన్యం

### కార్మిక శ్రేయస్సును పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

### అనేక రాష్ట్రాల్లో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతుంటే:

### సిర్పూర్ పేపర్ మిల్లులో ప్రభుత్వం కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదు:

### రిజిస్ట్రేషన్ నంబర్: ఈ 2381 కార్యనిర్వహక అధ్యక్షులు గోలెం వెంకటేశం:

**మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం ఎస్పియం మెయిన్ గెట్ ముందు రిలే నిరాహార చేస్తున్న కార్మికు. లను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన కార్మికులు సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మికుల శ్రమ ను దోస్తున్న జేకే యజమాన్యం కార్మిక శ్రేయస్సు పట్టని రాష్ట్ర ప్రభుత్వంరాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగు తుంటే సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు ఎందుకు నిర్వహించడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ నెంబర్ ఈ 2381 కార్య నిర్వహక అధ్యక్షులు గోలెం వెంకటేశం మాట్లాడుతూ..2018లో జెకె యజమాన్యం సిర్పూర్ పేపర్ మిల్లును రీఓపెన్ చేసిన నాటికి 1300 మంది పర్మనెంట్ కార్మికులు 17 మంది కాంట్రాక్ట్ కార్మికులు 700 మంది స్టాఫ్ కార్మికులు విధులు నిర్వహించే వారిని అన్నారు. ఎస్పిఎంయాజమాన్యం సీక్రెట్ బ్యాలెట్ ఎలక్షన్ ఎన్నికలు పెట్టమంటే ఫ్యాక్టరీ పెట్టే పరిస్థితిలో లేదని కోట్ల రూపాయలు వెచ్చించి మూతబడ్డ పేపర్ మిల్లును ఓపెన్ చేశామని చెప్తూనే రాష్ట్ర ప్రభుత్వంతో 1000 కోట్ల రాయల్టీలు తీసుకొని ప్రతి సంవత్సరం 100 కోట్ల సబ్సిడీలు తీసుకుంటూ పేపర్ మిల్లును లాభాల్లో నడిపిస్తూనే ఇతర రాష్ట్రా ల నుంచి దాదాపు 3 వేల పైచిలుకు కార్మికులను కాంట్రాక్టు,శాశ్వత,స్టాఫ్ కార్మికులుగా తీసుకున్నా రని దుయ్యబట్టారు. స్థానిక యువకులకు సిర్పూర్ పేపర్ మిల్లులో ఉపాధి అవకాశాలు కల్పించకుండా వేరే రాష్ట్రాలలో ఉన్నటువంటి కార్మికులను తీసుకు రావడం వల్ల స్థానిక యువతకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.260 మంది పెర్మనెంట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోక పోవడం వల్ల కుటుంబ పోషణకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. కార్మికులు కూలి పని చేసి వ్యవసాయ కూలీలుగా మార్కెట్, దుకాణాలలో పనిచేసే కుటుంబాలను పోషించుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు. సిర్పూర్ కాగజ్నగర్ పరిసర ప్రాంతాలకు చెందిన యువకులకు ఉపాధి కల్పించడానికి సిర్పూర్ పేపర్ మిల్ వెబ్సైట్లో లోకల్ ఆధార్ కార్డు కనబడితే ఉద్యోగా. లు కల్పించమని రిజెక్ట్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సిర్పూర్ పేపర్ మిల్లు కార్మికులు ఏర్పరచుకున్నటువంటి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా తమ డబ్బులను పొదుపు చేసుకున్న సంబంధిత డబ్బులు 12 కోట్లకు పైచిలుకు ఉన్నప్పటికీ కొత్తగా వచ్చిన జేకే యాజమాన్యం లెక్కలు చూపించకుండా రిజిస్టర్లు లేవని కుంటి సాకులు చెబుతూనే కార్మికులు ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీ ద్వారా తీసుకున్న అప్పు లకు లెక్కలు చూపిస్తూ రిటైర్మెంట్ తర్వాత వచ్చే పండుగ కోత విధించడం జరుగుతుందని అన్నారు ఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటీ లో జమ చేసుకున్న డబ్బు లు కార్మికులకు తిరిగి ఇవ్వడం లేదని దుయ్య బట్టారు.ఒక కార్మికుడు 240 రోజులు విధులు నిర్వహిస్తే సంవత్సరానికి 30 సెలవులు ఇవ్వాలని చట్టం ఉన్న ఉంది అలా 30 లీవులు సాధించు కున్న కార్మికునికి అనైతిక మైనటువంటి పదిమంది కమిటీ వేసియాజమాన్యం ఆ కమిటీ ద్వారా 4000 రూపాయల అగ్రిమెంటు పేరుతో నాలుగు సంవత్స రాల కాల పరిమితి పెట్టి మోసపూరిత అగ్రిమెంట్ పేరుతో




సంవత్సరానికి రూ “1000 పెంచి నాలుగేళ్లకు నాలుగు వేలు పెంచారు. కానీ కార్మికు లకు రావలసిన 30 లీవు లలో నాలుగు లీవులు కోత విధించి 26 లీవులు. గా కుదించారని విమర్శిం చారు 30 లీవులలో నాలుగు లీవులు పోను 26 మిగిలితే నాలుగు లీవులకు ఒక సంవత్సరా నికి 2400 చొప్పున నాలుగు సంవత్సరాలకి 9600 రూపాయలు కార్మికుల డబ్బులను తీసుకొని కేవలం 4000 రూపాయలు అగ్రిమెంట్ చేయడం అంటే కార్మికుడు ఈ పదిమంది కమిటీ (10 మెన్ కమిటీ) ద్వారా ప్రతి సంవత్సరం ఈ అగ్రిమెంట్ ప్రకారం నాలుగు సంవత్సరాల గాను 5,600 రూపాయలు నష్టం చెందిన సంగతి కార్మికులు గ్రహించి కమిటీ సభ్యులు యాజమాన్యం కలిసి చేసిన మోసానికి బలయ్యామని బోరున విలపిస్తున్నారు.అడిగే నాయకుడు లేదని ఇష్టం వచ్చిన రీతిలో యజమా న్యం కార్మికులపై దౌర్జన్యం చేస్తుందని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకో కపోగా మిగిలిన కాంట్రాక్టు కార్మికులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు కొటేషన్స్ సిస్టం ద్వారా బయటి నుండి వచ్చిన కాంట్రాక్టర్ లకు అటాచ్ చేసి పూర్తి స్థాయి జీవోలను చెల్లించక పోవడం వల్ల కార్మికుల అన్యాయానికి గురవుతు న్నారని అన్నారు.స్థానిక కాంట్రాక్ట్ కార్మికులకు ఎస్ పిఎం క్వాటర్స్ సౌకర్యం కల్పించక అన్యాయం చేస్తూ..బయటి రాష్ట్రాల నుంచి వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి ఒక్కరి కుటుంబానికి ఎస్పియం యాజమాన్యం క్వార్టర్లు కేటాయిస్తు వివక్ష చూపిస్తుందని అన్నారు.

కంపెనీలో ఉన్న కార్మికు లకు క్యాంటీన్ ద్వారా ప్రభుత్వం కేటాయించిన సబ్సిడీ ధరలకే అందించా లని కార్మికులలో ప్రధాన డిమాండ్ అన్నారు.కానీ ఎస్పిఎం కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికు లకు రిటైర్మెంట్ తర్వాత గ్రాజివిటీ చెల్లించమని చెప్పి నిర్ధాక్షణంగా బయ టికి నెట్టి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిలే నిరాహార దీక్ష చేస్తు న్న కార్మికులకు ఈ క్రింది డిమాండ్లను పరిష్కరించా లని డిమాండ్ చేశారు.

1) ఎస్పీఎంలో కార్మిక గుర్తింపు సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి.

2) కార్మిక 10 మెంబర్ కమిటీ వెంటనే రద్దు చేయాలి.

3) బయట ఉన్న కార్మికు లను పూర్తిస్థాయిలో విధుల్లోకి తీసుకోవాలి.

పై డిమాండ్లను పూర్తి చేయకపోతే సిర్పూర్ పేపర్ మిల్లు గేటు ముందు ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోగర్ల రాములు,సి.వెంకటేష్ ఏ.కొమురయ్య,సతీష్ కుమార్ టాగూర్,మురళి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## జీఆర్ఎం టౌన్ షిప్ లో భారీ చోరీ



**రామకృష్ణాపూర్, మే 29(ప్రజా జ్యోతి):**పట్టణంలోని జీఆర్ఎం టౌన్షిప్ గద్దెరాగడి ప్రాంతంలో భారీ చోరీ జరిగింది.బాధితుడు మహమ్మద్ అమీర్ ఖాన్ ఈ నెల 28న ఉదయం ఇంటికి తాళం వేసి గోదావరిఖని వెళ్లగా గుర్తుతెలియని దుండగులు మెయిన్ డోర్ పక్కనున్న గ్రిల్ తొలగించి లోపలికి చొరబడి బీరువాలో దాచిన సుమారు 20 తులాల బంగారు ఆభరణాలను దోచుకెళ్లారు.బాధితుడి ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెల్లంపల్లి ఏసీపీ, మందమర్రి సీఐ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాల దృశ్యాలను తనిఖీ చేశారు. నిందితుల పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

## ఆసిఫాబాద్ జిల్లాకు చేరుకున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

### స్వాగతం పలికిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కు స్వాగతం పలికి జిల్లా సమీకృత భవనంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి, సత్కరించా రు.వారితో పాటు జిల్లా అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కొమురం భీం జిల్లాకు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల

### పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కె హరిత, జిల్లా ఎస్పీ నీతిక పంత్

### సిర్పూర్ టి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు, ఎమ్మెల్సీ దండే విటల్:



**మే 29, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల .పుష్ప గుచ్చం అందజేసి ఘనంగాస్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హరిత,ఎస్పీ నీతికా పంత్,సిర్పూర్ (టి)ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ రావు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల పై అధికారులతో సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల పాల్గొన్నారు.

# ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి





జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 29 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో ధాన్యం అన్లోడింగ్, కొనుగోలు ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఖానాపూర్, కడెం మండలాల్లోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఖానాపూర్ మండలం సత్తనపల్లి గ్రామంలోని ఏఆర్ఎస్ రైస్ మిల్లుతో పాటు కడెం మండలంలోని లక్ష్మీ అన్నపూర్ణ రైస్ మిల్లు, నవాబ్‌పేట్, పెద్దబెల్లాల్, నచ్చన్ ఎల్లాపూర్ గ్రామాల్లోని పలు రైస్ మిల్లులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా మిల్లుల్లో జరుగుతున్న ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్లోడ్ చేసిన ధాన్యం వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలం, రోజువారీ సగటు అన్లోడింగ్ సామర్థ్యం తదితర అంశాలపై అధికారులను, మిల్లు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లుకు సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరగకుండా అవసరమైన మేరకు ఎక్కువమంది హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని మిల్లు నిర్వాహకులకు సూచించారు. స్థానిక అధికారులు రైస్ మిల్లుల వద్ద అన్లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, లారీలు త్వరగా ఖాళీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని స్పష్టం చేశారు. మిల్లుల తనిఖీ అనంతరం కడెం మండల తహసిల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కలెక్టర్ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వివరాలు, ఇప్పటివరకు సేకరించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం పరిమాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో, మిగిలిన ప్రక్రియను కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలు, సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహశీల్దార్లు సుజాత, మొయినుద్దీన్, ఎంపీడీవోలు రాధ, అరుణ, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. చ్ఎం రవీందర్,రాజు ఐకెపి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 29 ,( ప్రజాజ్యోతి ).** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుధర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్--2026 పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు కృషి చేయాలని స్పష్టం చేశారు. బూత్ లెవెల్ అధికారులు (బీఎల్ఓలు) తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేసి, పూర్తి చేసిన వివరాలను సేకరించాలన్నారు. ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లోనే తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సూపర్వైజర్లు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారితో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఏఈఆర్‌వోలు (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు), ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల్లో చెల్లా చెదరై విరిగిన చెట్లను తొలగించి

రహదారుల మరమ్మత్తులు

ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు వెల్లడి




**ఖానాపూర్ మే 29( ప్రజా జ్యోతి )** ఇటీవల కురిసిన ఈదురు గాలులతో గ్రామాల్లో చెల్లా చెదురై విరిగిన చెట్లు గృహ నివాసాల పై గల రేకులు కొట్టుకుపోయి రహదారులు దిగ్బంధమై ఇబ్బందులకు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవయ్యారు ఈ విషయమై మండల స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేసి రహదారులను మరమ్మతు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెట్లను ఎగిరిపోయిన రేకులను తొలగించారు మండలంలోని దిలార్పూర్ గోడల్ పంపు తో పాటు తదితర గ్రామాల్లో ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ రావు ఆధ్వర్యంలో ప్రస్తుతం పనులను పూర్తి చేశారు ఇందులో వైకుంఠ దామాలపై గల రేకులు 300 మీటర్లకు పైగా కొట్టుకుపోయాయని నివాస గృహాల్లో సైతం పలుచోట్ల పాక్షికంగా పూర్తిగా కూలిపోయిన వివరాలను సేకరించి మండల పరిషత్ అధికారి రాధా మండల తహసిల్దార్ సుజాతలతో పాటు ఆర్డీఓ జిల్లా కలెక్టర్లకు నివేదికను సమర్పించుతున్నట్లు రత్నాకర్ తెలిపారు

## ధాన్యం కొనుగోలుపై కేంద్రం విఫలం

బిజెపి నాయకులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతు గోస పాదయాత్ర డ్రామాలు

ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



**ఖానాపూర్ మే 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రైతుల ధాన్యం కొనుగోలు పై కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణవత్ గోవింద్ నాయక్ విమర్శించారు. రాష్ట్రంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్పందించకుండా తెలంగాణ బిజెపి నాయకులు మాత్రం కొనుగోలు కేంద్రాల వద్ద పాదయాత్ర డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో మాట్లాడుతూ. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు 8 మంది ఎంపీలు ఉన్నప్పటికీ రైతుల ధాన్యం కొనుగులపై కేంద్రాన్ని ఒప్పించడంలో పూర్తిగా విఫలమైనరని విమర్శించారు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే బిజెపి నేతలు రాజకీయాలు పక్కనపెట్టి కేంద్రంతో ధాన్యం కొనుగోలు చేయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఆదివాసీ కాంగ్రెస్ నాయకులు ఆత్రం రాజేశ్వర్ వసంత్ రావ్ వెడ్మ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు

**103జయంతి వేడుకల్లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొండా జి సాయి ప్రసాద్**



**ఖానాపూర్ మే 29 (ప్రజా జ్యోతి )** బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొశిడజీ సాయి ప్రసాద్ ఖానాపూర్ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజల చెంతకే పాలనా తీసుకొచ్చి జనతా వస్త్రాలు రెండు రూపాయల కిలో బియ్యం మహిళలకు ఆస్తు లలో హక్కు లాంటి ప్రతిష్టాత్మకమైన పథకాలు ఏర్పాటు చేసి ముఖ్యం గా బడుగు బలహీన మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు మేలు చేసిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందని కొండా జి సాయి ప్రసాద్ అన్నారు అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని ఎన్టీఆర్ సేవలను కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు

## పైరుకు ఫైర్ ఉంది.. స్టేషన్ ఏ లేకపాయే

-పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట?

**-ఇంకెన్నాళ్లు మా ప్రాంతం వెనుకబాటుకు?**

**-పార్టీలకతీతంగా బోథ్ ప్రాంత అభివృద్ధి మా లక్ష్యం**

**-మీ హామీలన్నీ నీటి మూటలే నా నీటి మీద రాతలేనా కోతలేనా?**

**-బోథ్ ఉద్యమ కారులు**



**బోథ్, మే 29 (ప్రజా జ్యోతి)** పైరుకు ఫైర్ ఉంది ఫైర్ స్టేషన్ లేకపాయే అని బోథ్ ఉద్యమకారులు శుక్రవారం వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం ఫైర్ స్టేషన్ మన ప్రాంతంలో ఏర్పాటు చెయ్యాలని బోథ్ యువత ఉద్యమాలు చేసింది అందరికి తెలిసిన విషయమే, ఆ కేసు విషయం గత 15నెలల నుండి కోర్ట్ చుట్టూ తిరుగుతూనే ఉన్నాము,కానీ ఇప్పటివరకు మన ప్రాంతంలో ఫైర్ ఇంజిన్, ఏర్పాటు చెయ్యలేదు.గత 2నెలల క్రితం, ఫైర్ స్టేషన్ మంజూరైనట్లుగా పలు పత్రికలలో ఫోటోలకు పోజులిచ్చి మేము తెచ్చాము, అంటే మేము తెచ్చాము అని పోటాపోటీగా పేపర్లకు ఇచ్చుకున్నట్లుగా ఉద్యమకారులు తెలిపారు. ప్రస్తుతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైనట్లుగా పేర్కొన్నారు. ఇటీవల రైతన్నలా పంటలు కాలిపోయి దీనస్థితిలో ఉన్నప్పుడు ఫైర్ ఇంజన్ కు దిక్కులేదు అని ఇంకెన్నాళ్లు వేచి చూడాలి అని విమర్శించారు. ఇదే విషయమై మాపై కేసులు నమోదయి కోర్టు చుట్టూ తిరుగుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఎవ్వరికి కూడా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నా రని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు మేలుకొని పదాల కోసం కాకుండా ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడాలని హితవుపలికారు.

# ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వాగ్దరి సర్పంచ్

## -తాగునీటి సమస్య పరిష్కారానికి రెండు బోర్ల ఏర్పాటు

**నేరడిగొండ, మే 29 (ప్రజాజ్యోతి):** గ్రామ ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వాగ్దరి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రెండు బోరు బావులను ఏర్పాటు చేశారు. గ్రామంలో కొంతకాలంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్, గ్రామ ప్రజల కోరిక మేరకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం ఉపసర్పంచ్ సోయం లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దల సమక్షంలో బోరు బావుల తవ్వకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో వాగ్దరి గ్రామపంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యపై



వెంటనే స్పందించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్పంచ్‌కు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, తక్షణమే చర్యలు తీసుకోవడం అభినందనీయమని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సోయం లక్ష్మణ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమారి మార్కెట్ యార్డుకు జొన్నలు తీసుకురావద్దు

**పిఎసిఎస్ చైర్మన్ మందుల రమేష్**

**నేరడిగొండ, మే 29 (ప్రజాజ్యోతి )** మండలంలోని కుమారి గ్రామ క్లస్టర్ పరిధిలోని రైతులు, అలాగే పరిసర ప్రాంతాల రైతులు ఎవరు కూడా కుమారి మార్కెట్ యార్డుకు జొన్నలను తీసుకురావద్దని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మందుల రమేష్ కోరారు. శుక్రవారం కుమారి గ్రామ రైతు వేదికలో ఆయన అధ్యక్షతన ఒక అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మందుల రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కుమారి గ్రామంలోని మార్కెట్ యార్డుతో పాటు, చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములు కూడా జొన్న కుప్పలతో పూర్తిగా నిండిపోయాయని తెలిపారు. యార్డులో జొన్నలు నిల్వ ఉంచడానికి సరైన స్థలం లేకపోవడంతో నిల్వలు పేరుకుపోయాయని వివరించారు. ఈ తీవ్రమైన స్థలాభావం కారణంగానే, ఇతర గ్రామస్తులు ఎవరూ కూడా ప్రస్తుతానికి తమ జొన్న పంటను



కుమారి మార్కెట్ యార్డుకు తీసుకురాకూడదని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించి జొన్న రైతులందరూ సహకరించాలని, మార్కెట్ యార్డుకు పంటను తెచ్చి ఇబ్బందులు పడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈఓలు రామోజీ ప్రవీణ్, వార్డు రాజేందర్, కారే శ్రీనివాస్ ప్రతినిధి అజయ్ మరియు స్థానిక రైతులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లోని అటవీప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలి



కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 29 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాల్లోని అటవీప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, అటవీ ప్రాంతాల్లో టెలికాం సేవల మెరుగుదల, తదితర మౌళిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రాంత ప్రజలకు మెరుగైన ఇంటర్నెట్, రవాణా, పారిశుద్ధ్యం, తదితర మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో ప్రతి అంశం ఇంటర్నెట్ తో ముడిపడి ఉన్నందున, ప్రజలందరికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వారి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యానికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ముఖ్య పట్టణాలకు అనుసంధానం పెరిగి వారి వారికి మేలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిప్పిరి గ్రామంలో సబ్ మార్కెట్ యార్డ్ మంజూరు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వ మరో వరం



**బజార్హత్నూర్ మే 29,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజారత్నూరు మండలంలోని పిప్పిరి గ్రామంలో సబ్ మార్కెట్ యార్డ్ మంజూరు చేయడం పట్ల రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ భట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అలాగే ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు పిప్పిరి గ్రామంలో సబ్ మార్కెట్ యార్డ్ మంజూరు కొరకు జీవోజారీ చేశారు.ఈ సబ్ మార్కెట్ యార్డ్ ఏర్పాటుతో బజారత్నూరు మండలంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు తమ వ్యవసాయ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే అవకాశం లభించనుంది. మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతులకు గిట్టుబాటు ధర లభించేందుకు ఇది దోహదపడుతుందని నాయకులు తెలిపారు. అదేవిధంగా రవాణా ఖర్చులు తగ్గి రైతుల ఆర్థిక భారం కొంత మేర తగ్గనుందని పేర్కొన్నారు.ఈ సబ్ మార్కెట్ యార్డ్ మంజూరుకు ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం వల్లే ఇది సాధ్యమైందని నాయకులు కొనియాడారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నరేష్ జాదవ్ రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటుందని నాయకులు వెల్లడించారు. పిప్పిరి గ్రామంలో సబ్ మార్కెట్ యార్డ్ మంజూరు కావడం ద్వారా ఈ ప్రాంత రైతాంగ అభివృద్ధికి కొత్త ఊపిరి లభించిందని, రైతుల ఆర్థిక ప్రగతికి ఇది మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు క, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుక, అలాగే డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ రైతులు, స్థానిక ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




**బోథ్, మే 29 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని పాత వాటిని పునరుద్ధరించి యధావిధిగా కొనసాగించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ శుక్రవారం పేర్కొన్న రు.బోథ్ మండల కేంద్రంలోని శంకర్రావు భవనంలో ఏఐటీయూసీ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విలాస్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని సూచించారు. పని గంటలను 8 నుండి 12 కు పెంచడం చాలా విడ్డూరమని పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి కార్మికుల హక్కును కాల రాయడమేనని తెలిపారు. కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం దోచిపెడుతుందని విమర్శించారు. ఏదేమైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దుచేసి కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు. రద్దు చేయని యెడల పోరాటాన్ని తీవ్ర ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, కార్యవర్గ సభ్యులు, ఏ చంద్రకళ, కీర్తి,రమణ, కే గంగయ్య, కే గోదావరి, ఎస్.కె ఉస్మాన్, జె. రుక్మిణి, ఆలం లు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ నాయకులు, రైతులతో రాజకీయాలు తగదు




**సోనాల, మే 29 ( ప్రజా జ్యోతి )** :సోనాల మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం వద్ద, బి ఆర్ ఎస్ నాయకులు రైతులతో రాజకీయాలు చేయడం తగదని, సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమంలా పంట కొనుగోలు చేస్తుంటే, బి ఆర్ ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి, కృత్రిమ ఉద్యమం సృష్టించేందుకు ఆరాట పడుతున్నారన్నారు. పదేళ్ల రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకున్న బి ఆర్ ఎస్ జొన్న రైతులకు చేసింది మాత్రం కేవలం 374 కోట్ల కొనుగోలు మాత్రమే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సీజన్లోనే దాదాపు 800 కోట్ల జొన్నలను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిందని తెలిపారు. రాజకీయ కృత్రిమ ఉద్యమం తేవడానికి రైతులను రెచ్చగొట్టే విధంగా బి ఆర్ ఎస్ పార్టీ నేతలు కొనుగోలు సెంటర్ల వద్ద సందట్లో సడేమియా లాగా వ్యవహరిస్తున్నారని, ఉనికి కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. నేడో రేపో దాదాపుగా కొనుగోలు ముగింపు అయ్యే సమయంలో రైతులను రెచ్చగొట్టే విధానం సరికాదని తెలిపారు

## రైతులకు అన్యాయం చేస్తే ఊరుకోం

బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్



**ఇచ్చోడ,మే 29 (ప్రజా జ్యోతి)** జొన్నలు విక్రయించే రైతులకు అన్యాయం చేస్తే ఊరుకో బోమని ఆదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్ అన్నారు. శుక్రవారం ఇచ్చోడ ద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును సందర్శించి ఆయన రైతులు జొన్నల విక్రయాలకు ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. దళారులకు సౌకర్యాలు కల్పిస్తూ రైతుల కు అన్యాయం చేస్తే పార్టీ వారికి అండగా ఉంటుందని, అలాంటి ఇబ్బందులు ఏమన్నా వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శి మాధవ్ రావ్ అంటే, బోథ్ ని యోజకవర్గ కన్వీనర్ బాబా రావు కధం, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, పెందూర్ తులసిరామ్, హారన్ సుభాష్ పాటిల్, నరాల శ్రీనివాస్, జాదవ్ రమేష్, కోనల్ చంద్, దామోదర్, బాబ్జీ, వినయక్ రావ్ త దితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం





## జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, మే 29 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, అధికారికంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం కలెక్టర్ క్యాం పు కార్యాలయంలో జూన్ 2 న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారుల తో ఆయన సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన ఈ శుభదినాన్ని పురస్కరించు కొని జిల్లా కేంద్రంతో పాటు అ న్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలను పండుగ వాతావ రణంలో నిర్వహించాలని పి లుపునిచ్చారు. ప్రధాన వేడుక జరిగే కలెక్టరేట్ ప్రాంగణంలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉం చుకుని ప్రజలకు, ప్రజా ప్రతిని ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన నీడ సదుపాయం, తాగునీరు, వైద్య స హాయం అందుబాటులో ఉం చాలని అధికారులను ఆదేశిం చారు. జూన్ 1, 2 తేదీలలో జిల్లాలోని అన్ని ముఖ్య ప్రభు త్వ కార్యాలయాలు, చారిత్రక కట్టడాలను విద్యుత్ దీపాలం కరణతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని స్పష్టం



చేశారు. వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ, అమర వీ రుల స్మారక స్తూపాల వద్ద ని వాళులు అర్పించే కార్యక్రమా ల్లో ప్రోటోకాల్ను కచ్చితంగా పాటించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమై న బందోబస్తు ఏర్పాటు చే యాలని సూచించారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు బా ధ్యతాయుతంగా, సమన్వ యంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్ఎస్ చిత్రు, ఎస్.రాజేశ్వర్, ఏవో వ ర్మ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

# వివో ఎ ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**లేకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్య మం**
**మాజీ మంత్రి జోగు రామన్న,**
**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 29 (ప్రజా జ్యోతి)**చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వివో ఇలా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చే పడుతామని మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు జోగు రామన్న , బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ లు హె చ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం వివోఏలను గుర్తించాల్సింది పోయి వారి పట్ల ని ష్పక్షపా తంగా వ్యవహరించడం స మంజసం కాదన్నారు. ఐకేపీ వివోఏ జేఏసీ కమిటీ ఆధ్వ ర్యంలో గత 11 రోజులుగా మండుటెండలో నిరవధిక స మ్మె కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం దృష్టి సారించక పోవడం సిగ్గుచేటని విమ ర్శించారు. శుక్రవారం బీఆర్ ఎస్ పార్టీ నేతలు సమ్మె శిబి రాన్ని సందర్శించి వివోఏలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్నతో పాటు ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ ప్రభుత్వం ఇచ్చిన హా మీలను అమలు చేయాల్సింది పోయి వివోఏల పట్ల నిరంకుశ వైఖరి అవలంబించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలం లో వివోఏల సేవలను గుర్తించి రూ.3 వేలుగా ఉన్న వేతనాల ను రూ.5 వేలకు పెంచిన వి షయాన్ని గుర్తు చేశారు. ప్రస్తు తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివోఏల వ్యవస్థను కనుమరు గుచేసేలా ఆలోచించడం సరైం ది కాదన్నారు. మహిళా సాధి కారత పేరుతో అనేక హామీలు ఇస్తూ మహిళలను మోసం చే స్తున్నారని ఆరోపించారు. మండుటెండలో మహిళలు నిరసన వ్యక్తం చేస్తుండగా కనీ సం టెంట్ వేసుకునేందుకు కూడా అనుమతులు ఇవ్వ కుండా ప్రభుత్వం కక్ష పూరి తంగా వ్యవహరిస్తోందన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల నిరసనల సమయంలో కూడా ఇలాంటి పరిస్థితులే ఎదురయ్యాయని తెలిపారు. వివోఏల డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు బీఆర్ఎస్ పార్టీ వారి పో రాటానికి అండగా నిలిచి కలిసి నిరసనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. సమ్మె చేస్తున్న వివోఏలకు ప్రభుత్వం తగిన భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇజ్జగిరి నారాయణ, లింగాల చిన్నన్న, తాజుద్దీన్, అరుణ, రమణ, ప్రవీణ్, పేరోజ్ ఖాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్‌ని సన్మానించిన యువజన సంఘాలు



**ఆదిలాబాద్ టౌన్, మే 29 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కమిషనర్ సమావేశ మందిరం లో నూతనంగా ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పద వి బాధ్యతలు చేపట్టిన ఏ జ గదీష్ గౌడ్ ని యువజన సం ఘాల సమితి ఆధ్వర్యంలో వారి కార్యక్రమంలో యువత ప్ర తినిధులు కౌన్సిలర్ లు పుర ప్రముఖులు శాల్వతో సన్మా నించి యువత స్ఫూర్తి ప్రదాత ఆదర్శ ప్రాయుడు. యువత పక్షాన 25 అడుగుల విగ్రహ ప్రతిమ చిన్న వివేకానందుని చిత్ర పాఠాన్ని బహుకరించా రు. వారి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో కమిషనర్ ఆదిలాబాద్ జిల్లా కు చేసిన సేవలు అభినందని యమని. తెలంగాణ సాధన లో ఉద్యమంలో ఉద్యోగ సం ఘాలతో కలిసి పనిచేసిన తీరు, ఎల్లపుడు ప్రజల సమ స్యలు పరిష్కారం చెయ్యడం అప్పటికన్నా ఇప్పుడు పెద్ద బాధ్యత గల హోదాలో ప్రజ లకు అందుబాటులో ఉంటూ ప్రజల క్షేమం కోసం అభిరుద్ది దిశగా ప్రభుత్వం యత్రాంగం. ప్రజాప్రతినిధుల ప్రజల సహ కారం తో పట్టణ సుందరికరణ తో పాటు సేవలు అందించి ఆదిలాబాద్ ప్రజల మన్ననలు పొందాలని. జిల్లా కు మంచి పేరు తేవాలని గతంలో యువజన సంఘాలతో కలిసి పని తీరు మార్పాలేనిదని యువత తో కలిసి ప్రజలకు ప్రభుత్వని కి వారదిగా కలిసి పని చేసినా జ్ఞాపకాలను నెమరు వేసు కుంటూ ఆదిలాబాద్ యువత పక్షాన ఎప్పుడు అందుబాట లో ఉంటూ మా సేవలు కొన సాగుతాయాని జిల్లా అధ్యక్షు లు. బాలశంకర్ కృష్ణ తెలిపా రు, కమిషనర్ మాట్లాడుతూ సామజిక సేవలో యువజన సంఘాల సేవలు అభినందన నియమని అలాగే కొనసాగా లని నా నుండి మీకు అన్ని విధాలా సహాయ సహకారా లు ఉంటాయని అలాగే కమి షనర్ తో పాటు వైస్ చైర్మన్ మమ్మద్ రోహిత్‌లి, యువ కౌన్సిలర్లు చరణ్ గౌడ్, బండా రిసతీష్ అనూష. నసీర్ లను ఘనంగా సన్మానిచ్చారు... ఈ కార్యక్రమం లో యువజన సం ఘాల గౌరవ అధ్యక్షులు బం డారి సతీష్, ముఖ్య సలాదా రులు బైరి సాయన్న. లోకిరె మనోహర్, పట్టణ అధ్యక్షులు ఉరే గణేష్, కౌన్సిలర్ లు చర ణ్ గౌడ్,విజయ్. నజీర్ సంజ య్ లు యువజన సంఘాల, జిల్లా పట్టణ ప్రతినిధులు. ని మ్మల ప్రశాంత్, ఓటర్కర్ లక్ష్మి నారాయణ. దర్శనలా నగేష్, మాదిపెల్లి ప్రమోద్.దాసరి శంకర్, నారాయణ్ సిండే, కొమ్ము కృష్ణ.రాజు, సంతోష్. షుగత్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైఖరి పై ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో నిరసన




**ఇచ్చోడ మే 19,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాదిగలపై అనుసరించిన విధానాల పట్ల ఎమ్మార్పీ ఎస్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది.ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ ఆ ధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా లో మెజార్టీగా జనాభా ఉన్న మాదిగలకు ఏ ఒక్కరికీ మండల అధ్యక్షులుగా ఇవ్వక పోవ డానికి నిరసనగా డాక్టర్ బి. ఆ ర్ అంబేద్కర్ విగ్రహానికి విన తి పత్రం ఇచ్చిన అనంతరం నల్ల జెండాలతో నిరసన వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు లు ఆరెల్లి మల్లేష్ మాదిగ మా ట్లాడుతూఇటీవల జిల్లా వ్యా ప్తంగా 23 మండలాలలో జరి గిన మండల అధ్యక్ష పదవుల నియామకాలలో ఒక్క మాదిగ నాయకుడికి కూడా అవకాశం కల్పించలేదు. అలాగే జిల్లా స్థాయిలో ఎస్సీ సెల్ చైర్మన్ సహా ఇతర నామినేటెడ్, పద వులలో కూడా మాదిగలకు చోటు ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశారని అన్నా రు.దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న మాదిగలను కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగానే గుర్తి స్తూ, రాజకీయంగా ఎదగకుం డా అడుగడుగునా అవమాని స్తున్నారని,మాదిగ సమాజాన్ని రాజకీయంగా అణగదొక్కే కుట్రలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్నాయి అని అన్నారు. ఈ అన్యాయా లకు నిరసనగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు న్యా యం జరిగే విధంగా స్పందిం చాలని విజ్ఞప్తి చేశారు. లేని యెడల మాదిగల నుండి కాం గ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చ రించారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నా యకులు దుబ్బాక సుభాష్ మాదిగ, గోటిముఖేల్ మధుకర్ సిరిసిల్ల భూమయ్య మాది గ, ఎమ్మార్పీఎస్ మండల అ ధ్యక్షులు చిట్టి రవి, కాష్పాక విష్ణు, మచ్చ గంగయ్య, ఆరె పల్లి రవి, జుట్టు మల్లేష్, కొ త్తూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య సేవలు

**రూ.50 వేల నుంచి రూ.80 వేల వరకు ఖర్చయ్యే పరీక్ష ఆరోగ్యశ్రీ కింద పేదలకు ఉచితం చేయనున్నారు.**

**హైద్రాబాద్ :** హైదరాబాద్?లోని ఇన్?స్టిట్యూట్? ఆఫ్? మెడికల్? సైన్సెస్? లో అత్యాధునిక వైద్య సేవల విస్తరణ వేగం అందుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఢిల్లీ ఎయిమ్స్? స్థాయిలో నిమ్స్? సేవలు అందించేలా చర్యలు తీసుకుంటోంది. సేవల ఆధునికీకరణతోపాటు పరిశోధనలకు పెద్దపేట వేయనున్నారు. రేవంత్?రెడ్డి సూచనలతో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్? రాజనర్సింహ తరచూ అధికారులతో సమీక్షిస్తూ నిమ్స్?కు ఆధునిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు. గత రెండేళ్లలో ప్రభుత్వ బడ్జెట్?, సీఎస్?ఆర్? తదితర వనరుల ద్వారా సమకూరిన నిధుల్లో రూ.150 కోట్లకు పైగా వెచ్చించి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.ఆధునిక క్యాన్సర్? చికిత్సలకు నిమ్స్? శ్రీకారం తాజాగా నెక్స్? జనరేషన్? సీక్వెన్సింగ్? (ఎన్?జీఎస్?) సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొన్నాళ్ల క్రితమే చేపట్టిన ప్రయోగాత్మక పరీక్షలు ఇప్పుడు విజయవంతమవడంతో శుక్రవారం నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. మొదటి విడతలో వందల మంది రోగుల శాంపిళ్లను ఎన్?జీఎస్? మిషన్?పై